ఉపన్యాసము

13507

రామస్తవము

(ఒక ప్రాచీనకవి కృతము)



ప్రకాశకులు :

వేదాంత గ్రంథ నిలయము,

చేబ్రోలు, గుంటూరుజిల్లా.

ఓమ్.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

రామస్తవము

గ్రంథకర్త:

ఒక ప్రాచీనకవి.

ప్రకాశకులు:

ఇలపావులూరి శ్రీరాములు,

వేదాంత గ్రంథాలయం,

చేబ్రోలు, గుంటూరు జిల్లా.

ప్రతి సంఖ్య 500.

గుంటూరు. వాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడెను.

1924

కాపీ ౧టి ౬ పైసలు.

పీఠిక.

" అపశబ్దంబుల గూడియుఁ హరిచరిత్రాలాపముల్ సర్వపా ।
పపరిత్యాగము సేయుగావునహరిఁ భావించుచుఁ బాడుచుఁ।
జపముల్ సేయుచు వీనులఁ వినుచునశ్రాంతంబుగీర్తించుచుఁ।
దపసుల్ సాధులు ధన్యులౌదురుగదా తత్వజ్ఞచింతింపుమా ॥ "

భగవానుడు సర్వపాప భంజనుండు. కాన నా మహనీయుని సంకీర్తనలెట్టి యపశబ్దభూయిష్టంబులైనను నార్యజన గ్రాహ్యంబులేయగు. సుమారు తొంబది కందపద్దెములుగల శిథిలావస్థయందున్న తాళపత్రగ్రంధ మొకటి శ్రీ కొమ్మరాజు లక్ష్మీకాంత కవిగారివలన నాకు లభించె. నాకు నెంతయు కూర్మిస్నేహితులగు శ్రీ కవిగారు నుత్సాహమున నాపద్దెముల బరిశోధించి యుత్సన్న భాగంబుల వారి యధాశక్తిని బూరించి కవిజనసుధీలోకమున కెంతయు స్తోత్రపాత్రులైరి.

ఈ శతకరత్నమును రచించిన కవి తననామధేయాదుల నెచ్చటగాని బేర్కొని యుండలేదు. కాన నా కవి పేరెయ్యదియో యెఱుంగరాదు. పద్యముల రచనను బట్టియు శైలిని బట్టియు జూడ నాతడు పేరెన్నిక గాంచిన కవివర్గంబున జేర్చు కొనదగిన వాడని జెప్ప నొప్పు. ఇంతియగాక నాపదధోరణి నెంచి చూడ నాతడొక నిశ్చలపరమరామభక్తాగ్రేసరుండని నిశ్చయింపనగును. భక్తులకెంతయు నీ గ్రంధము ఆదరణీయం

బనియెంచి శ్రీ లక్ష్మీకాంత కవిగారి ప్రోత్సాహంబున దీనిని రామార్పితంబుగ ప్రకటింప సాహసించితిమి.

మఱియును భక్తుల కత్యంతోపయుక్తంబులగు నగస్త్య సంహిత ఆపదుద్ధారకస్తోత్రమును, శ్రీ రాముని యవతార మును గూర్చిన విమర్శనమును (రామాయణాంతరార్థమును గల) శ్రీరామ సాహాయ్యమున నాచే యథాశక్తిని, వ్రాయం బడిన యవతారికయును, నిందుజేర్పబడినవి. పద్యముల యర్థ మును విశదీకరించు తాత్పర్యము గూడ నా శ్రీరామకటాక్ష వీక్షణంబున నేనే వ్రాసినాడను.

సమస్త జనులును దీనిని భక్తిశ్రద్ధలతో బఠించి తాము జేయు సమస్తకర్మములు రామార్పితంబుగ జేయుచు సంసార బంధవిమోచనులై సుఖులై మనుదురుగాక.

ఇట్లు

సుజనవిధేయుడు,

ఇలపావులూరి శ్రీరాములు.



అవతారిక.

శ్రీరాముని గుణ విమర్శనము.

రాముడు నిర్వికార, నిష్క్రియ, నిర్గుణ పరబ్రహ్మము. శ్రీరాముడు శ్రీయన లక్ష్మి లేక ప్రకృత్యావిర్భూతుండైన భక్తపరాధీన ఆర్తత్రాణ పరాయణత్వాది సద్గుణోపేతుండగు సగుణబ్రహ్మము. అయిన నిచ్చట నొక్క సందేహము బొడమెడిని. భగవంతుండు నిర్గుణుడా లేక సగుణుడా? ఇందులకు సమాధానము రెండునని చెప్పవలయును. రెండిటికిని వేరుపర్చరాని భేదముగలదు. అగ్నికిని దాని దగ్ధలక్షణమునకు నెట్టి భేదముగలదో సగుణనిర్గుణబ్రహ్మముల కట్టి భేదమే గలదు. దీపమునకును దానికాంతికి నెట్టి వ్యత్యాసముండునో సగుణనిర్గుణముల కట్టి వ్యత్యాసమేగలదు. పాలకును వాని ధవళవర్ణమున కెట్టి తారతమ్యముండునో సగుణనిర్గుణములకట్టి తారతమ్యమే యుండును. రెంటినుండి దేనినిగాని వేరుగా నూహించగలమా? అసంభవముగదా. నిర్గుణపరబ్రహ్మమే ప్రకృతియుతంబై సగుణ బ్రహ్మమగుచున్నది. ఈసమస్తదృశ్య ప్రపంచమును సగుణబ్రహ్మస్వరూపము. సమస్తస్థావరజంగమపదార్థములును నాసగుణబ్రహ్మము యొక్క నాకారములే. ప్రకృతికి చలనముగలదు. కాని యయ్యది చైతన్యరహితము. దీనినే శాక్తేయులుశక్తియనియును, తత్వజ్ఞులు మాయయనియును, క్రైస్తవులు

హాలిఘోస్టనియును జెప్పుదురు. బ్రహ్మమునకు చైతన్యము గలదుకాని యది చలనరహితము. ఈరెంటికూటమియే యీ ప్రపంచము.

బ్రహ్మము విశాలమగు సముద్రమువంటిది. అందెచ్చట జూచినను యేకపదార్థము-నీరొక్కటియే కానవగును. కాని సముద్రమున కర్మవశాత్తునేదో యొక్కభాగంబున మిక్కుటమగు శీతలముచే నానీరు ఘనీభవించి మంచుగడ్డగ మారును. ఆమంచుగడ్డకు సూర్యవేడిమి సోకినప్పుడు తిరుగనది నీరై సముద్ర జలంబుననేకమగుచున్నది. అటులనే యీసృష్టియు.

ప్రపంచమునకు బ్రహ్మము వేరుగాదు. ఉపనయనానంతరము శ్రీరాముడు సద్గురుమహావాక్యంబుల దలంచి సంపూర్ణ వైరాగ్యసంపన్నుండై ప్రాపంచకచర్యలేవియు నొల్లక రాజ్యవిముఖుండై యుండెను.దశరథునికి దిక్కుదోచక గురువైన వశిష్టులరావించి శ్రీరాముని సంగతి నివేదించెను. వశిష్టుడా శ్రీరాముని వైరాగ్యగుణము పరిశీలించి యాయనతో నిట్లనియె. "రామా! నేనొక్క ప్రశ్ననడిగెద సమాధానము బాగుగ యోచించి జెప్పుమా. బ్రహ్మమునకును ప్రపంచమునకు నెట్టి సంబంధముగలదు, బ్రహ్మము ప్రపంచమునకు వేరైయుండిన నీవు యీప్రపంచమును విడువవచ్చును. దీర్ఘాలోచన జేసి ప్రత్యుత్తర మిమ్మ"ని సంబోధించెను. రాముడు నిశ్చలమనస్కుండయి కొంతతడవు యోచించి రెంటికిని భేదము లేదనియు బ్రహ్మమే యీప్రపంచముగ వ్యక్తమగుచున్నదనియు గ్రహించి రాజ్య భారమూనెను.

బ్రహ్మప్రకృతి సంయోగములచే గదా నీసృష్టి యేర్ప డుచున్నది. ఎవ్వనియందీ మాయా ప్రకృతి పదార్థమెక్కుడుగ నుండునో నాతడు జడుడైన యజ్ఞానిగనో లేక కామక్రోధాది రాక్షసగుణభూయిష్ఠుండుగనో యుండును. ఎవడు శమ దమాదిసల్లక్షణసంపన్నుండుగ నుండునో నాతడు పరబ్రహ్మాం శాధిక్యుండని యెరుంగునది. దీనినిబట్టిజూడ సగుణారాధనయు నిర్గుణారాధనయు రెండునునొప్పిదము లేయని దేలుచున్నది. నిరా కారనిరామయ పరబ్రహ్మమును నిర్గుణముగ ధ్యానించగలి గిన సరియే. కాని యయ్యదిసామాన్యజనదుస్సాధ్యంబు. మాన వుని మానసికమునకుఁ బరిమితిగలదు. అయ్యది కొలదిదూరము మాత్రమేగి నచ్చట యాగిపోవును. బ్రహ్మమిట్టిదని మనస్సుచే నూహించ ఁలము. ఆకారము లేనిదియును, నిర్వికల్పమును, ని ష్క్రియమును, నిరామయమును నగు నిర్గుణపరబ్రహ్మమును మానవుడు పరిచ్ఛిన్నమగు మనస్సుచే నూహింప శక్యమగునా.' నిర్గుణబ్రహ్మము మనస్సున కచింత్యము, వాక్కునకవాచ్యము. అయినదానినిబోడగాంచుటకేమి తెరవనిన ప్రథమమున సగుణా రాధనయే. ఆనిర్గుణపరబ్రహ్మముయొక్క వికారస్వరూపమైన నీప్రపంచములోని బ్రహ్మాంశనెక్కుడుగ గలిగిన అనగా దే వాంశసంభూతులగు వారలలో నేదో యొకయవతారమును తన కునాదర్శప్రాయముగ గైకొని యామూర్తిని మనస్సునందిడి యామూర్తి సద్గుణంబులను సదా యూహించి భాషించుచు బాడుచు సకలకార్యంబులు నామూర్తి ప్రత్యర్థంబుగ సల్పుచు నిరంతరధ్యానపరాయణుండై యుండిన యెట్టకేలకు దనకును

డనయిష్టదైవమునకును భేదము లేక తానే తనయిష్టదైవమనియు తనయిష్టదైవమే తాననియు నన్న యభేదమేర్పడి యమనస్క ప్రాప్తిగలుగును అనగా మనస్సు నశించును. అప్పుడాత్మ సాక్షాత్కారము గలుగును. దేహమే తానను భ్రాంతి బోయి చావు పుట్టుకలు లేని సుఖదుఃఖ శీతోష్ణాది ద్వంద్వంబుల కంటని నిత్యమైన యాత్మయే తానని గ్రహించగలుగును. ఈయాత్మచేతనే యనంతకోటి సూర్య తేజో భాసితంబగు నా నిర్గుణపరబ్రహ్మ మెరుంగనగును. పర బ్రహ్మ సాక్షాత్కారము నిర్వికల్పసమాధి యందు గాని లభిం చదు. అత్యుత్కృష్టతమంబైన యానిర్వికల్పసమాధియందా చిదానంద నిర్గుణ పరబ్రహ్మమును గాంచి యం దైక్యమగుట యే యభ్యాసకుని పరమావధియై యుండనొప్పు.

పూర్వోక్తప్రకారంబున నీ సృష్టిలోని జంతుజాలంబు లన్నియును మానవులందరును కొంచెముగానో గొప్పగానో దేవాంశసంభూతులు. ఈ మూర్తులన్నియు నాపరమాత్మ యాకృతులే, అయినను మాయాప్రకృతి ప్రభావముచే నొక ప్పుడెందేని ప్రజలు దురాచార దుష్పథగాములయి నీతిబాహ్య కృత్యపరులై నికృష్టదుర్భరజీవితంబుల గడపుచున్నపుడు భక్తు లార్తులై తన్ను వేడ పరమదయాళుండగు నాపరమాత్మ యా దేశములోని ప్రజలనుద్ధరించి దుష్టనిగ్రహణశిష్టపరిపాలనంబు జేసి ప్రజలబ్రోవస్వల్ప ప్రకృత్యంశముతో నీలోకంబునకవతరిం చును. అట్టివారలనే మనమవతారపురుషులందుము. వారుజన్మ ముతోడనే యసాధారణప్రజ్ఞాధారేయులై యుందురు. పర

మాత్మ తానవతరించి చేయవలసిన కార్యమును బట్టియును దేశ కాల పాత్రంబుల ననుసరించియు తగిన యవతారమునుదాల్చు చుండును. సృష్ట్యాదిగ పరమాత్మ పదియవతారంబు లెత్తెనని మనపురాణేతిహాసవచనప్రమాణమై యున్నది. పదియని నిరు కేల? ఎచ్చటెచ్చట నధర్మము ప్రబలి ధర్మము యడుగంటునో నచ్చటచ్చట నాయా సాధుజనంబుల భగవానుడు సంరక్షింప నవతరించుచుండుననిగదా సుప్రసిద్ధ గీతావాక్యము. అటులయిన మహమ్మదు రామకృష్ణ పరమహంసేత్యాది మహాపురుషుల నేల యవతారమూర్తులనుగ నెన్నరాదు? వారి జీవితంబుల బరి శీలించిన వారును యుగమానుష కృత్యంబు లేసల్పి ధర్మసంస్థాపన మొనర్చి చనిరని ఘంటాపథంబుగ జెప్పవచ్చును.

పరమాత్మదాల్చిన నిట్టియవతారంబు లన్నింటిలోను సర్వోత్కృష్టతమం బయినదియును బహుజనాంగీకారాదరణీ యంబయినదియును నగు శ్రీరామావతార మొక్కటియైయు న్నది. ఈ అవతారంబున పరమాత్మ సాధుబాధితులగు దుష్ట జనుల దునుమాడి శిష్టులమన్నించుటయగాక సతీపతుల కుండ దగిన నిష్కళంకం బయిన యన్యోన్యానురాగంబును భ్రాతృవా త్సల్యంబును, పితృభక్తియును, మాతృసేవయును, మిత్రభావం బును మొదలగు సద్గుణపుంజంబుల బేరుకొని తానాచరించి ప్రజలకత్యంతానుష్ఠేయంబులుగ బ్రకటించెను. ఇంతియగాక రాజు తన ప్రజల నెట్లు సత్పథగాములుగజేసి వారి కష్టసుఖ ములు తనవిగ భావించి ప్రజలకొఱకై తానుగాని తనకై ప్రజలు గారనిన రాజధర్మంబులు చక్కగననుష్ఠించి రాజలోకమునకాద

ర్యప్రాయుండయ్యెను. మఱియు నీ యవతారంబున పరమాత్మ యన్నిరసంబుల తనజీవితమందు వెల్లడించెను. సంగరరంగమందు నతిభీషణాకారముందాల్చి రౌద్ర మూర్తియై శత్రువర్గమును జేల్చి చెండాడి పీనుగుపెంటగావించెను. నీలమేఘచ్ఛాయంబోలు శరీరకాంతిచె నొప్పి సుందరమూర్తియగు జగన్మోహనాకారుండై యేకపత్నీవ్రతస్థుండై తన సహధర్మచారిణియగు సీత ప్రేమాల శృంగార రసముట్టిపడక్రీడించెను. పితృమరణవార్త వినినప్పుడును సీతావియోగకాలమందును నా మహనీయుడు శోకరసమొప్పించె. యుద్ధమందు భీభత్సమును భటవర్గము జెసకరుణారసమును తాపసోత్తముల సన్నిధి శాంతభావమును బ్రచురించె. శరణాగత బిరుదాంకితుండన శ్రీరామునే జెప్పవలె. సత్యవాక్యపరిపాలకుండన శ్రీరామునే బేర్కొనదగు రణధీరుండన శ్రీరామునే యెన్నదగు. భక్తవత్సలుండన శ్రీరామునే నిరూపించనొప్పు. అసాధారణప్రజ్ఞాధురంధరుండన శ్రీరామునికే జెల్లు. మహనీయపవిత్రచారిత్రుండన శ్రీరాముడే.

ఇక ప్రతిపక్షులవాక్యము లాలకింతము. శ్రీరాముడు భగవంతుండేయైన సీతాన్వేషణార్థమై యంత కష్టమెందులకు? సీతను తిరిగితాను దెచ్చుటకై యెందులకంత సన్నాహము? రాక్షసమూకనంతయు తానొక్కడేక్షణకాలములో నంత మొందించి సీతను బడయరాదే? భగవంతునికి భార్యయేమి? భగవంతుండు సామాన్యమానవుండుబోలె నట్లు విలపించుటెట్లు సంభవించు? దుర్భరవనవాసక్లేశముల ననుభవించు టెందులకు? ఇత్యాది ప్రతిపక్షుల ప్రశ్నలనించుక పరిశీలించి విచారింతముగాక.

శ్రీరాముడు పరమాత్మ యవతారము గాని పరమాత్మ గాడు. పరమాత్మకు నాయన యవతారమునకు నొకించుక భేదముగలదు. అవతారమనిన శరీరముదాల్చిన పరమాత్మ యనిజ్ఞప్తియందుంచుకొనుము. అనగా ప్రకృతిచే నావరింపంబడిన శరీరధారియని యర్థము. పరమాత్మ ప్రకృతికినంటనివాడు. అవతారము ప్రకృత్యావిష్కృతుడు. అట్లైన సామాన్యమానవులకు నవతారమునకు భేద మెచ్చట. అసామాన్యమానవుడు మాయాప్రకృతికి బూర్ణముగ లొంగియుండును. అవతారపురుషుడన్నను ప్రకృతిని సామాన్యముగ నెల్లప్పుడు తన స్వాధీనమందుంచుకొనియుండి యమానుషకృత్యంబు లాచరించును. కాని యొకానొకప్పుడైన ప్రకృతికి లోబడినట్లగపడక దప్పదు. శరీరధారియైన ప్రతిజీవియు నెంతప్రజ్ఞావంతుడైనను శరీరధర్మముల కొకప్పుడైనను వశ్యుడై యే తీరవలయును.

ఇందులకు మఱియొక సమాధానము. నరునిచేత గదా రావణసంహారము జరుగవలసి యుండెను. కనుక రాముడు నరుని లక్షణములన్నియు తన జీవితమున గనుపర్చక పోయిన నరుండెట్లగును? నరుడు గాకపోయిన రావణుండు చచ్చుటెట్లు?

ప్రతికక్షుల యాక్షేపణ మఱియొకటి గలదు. వాలి సంహారమధర్మమార్గమున జరిగెనని. ఇందులకు బెక్కుసమాధానములు పెద్దలు చేర్కొందురు. వాలి దేవతలచే నొసంగబడిన నొక వశీకరణకాంచనమాల కంఠమం దలంకరించుకొని యుండును. దానిని గాంచిన ప్రతివాడును నాతనికి వశ్యుడై

యుండును. రాముడు వాలియెదుట బడి యుద్ధమొనర్చిన నాకాంచనమాలా ప్రభావముచే వాలికి వశ్యుడు గాక తప్పదు. రాముండవతారమూర్తి గదా; సామాన్యమాల కేల వశ్యుడు గావలయుననిన దానినుంచి దప్పించుకొను శక్తిరామునికున్నను దేవతలు తన భక్తులు గాన తన భక్తదత్తంబైన మాలాప్రభావము తాను నిరసించజనదు.

ఒకవేళ ముఖాముఖినే రాముడు యుద్ధమొనర్చినను కొండము. రాముని యనక్రపరాక్రమరణకౌశలమున కోర్వలేక వాలి వెన్నిచ్చి తన నగరులోనికి బాంపోయి దాగుండిన రాముడు జేయదగిన దేమై యుండును?' పదునాలుగేండ్లు యే పుర ప్రవేశముగాని జేయక రాజచిహ్నముల వీడి తపసి వేషధారియై నిర్జనవనవాసము సల్పుదునని గదా రాముడు తన ప్రియజనకుని మ్రోలజేసిన ఘోరప్రమాణము! వాలిని సంహరించక విడిచిన సుగ్రీవునితో తానొనరించిన మైత్రి ప్రమాణమునకు భంగమువాటిల్లుగదా! ఇదిగాక వాలి కడుదుష్టుడు. దుష్టసంహారము రామునివిధికృత్యము గనుక వాలిసంహారము సమాదరణీయమేనని జెప్పనగును.

శ్రీరాముం డవతారమూర్తి యని జెప్పుట కాయన జేసిన మహాత్కార్యము లేమియన:—కేవల బాల్యావస్థయందే మారీచ సుబాహులను ఘోరరాక్షసుల సంహరించి విశ్వామిత్రయాగముగాచుట దుర్ఘటకార్యముగాదే! ఇరువది వేల మంది బట్టియెత్తలేని శంకరునివిలు నొక్కకేలనెత్తి విరచుట అసాధారణకృత్యముగదా ! అనేకాబ్దంబులు చట్రా

యియై బడియున్న యహల్యకు తనపాదరజముచే శాపవిమోచన మొనర్చుటెంత మహనీయతయని జెప్పవలె! వికృతాకారులై కొంటెచేష్టాపరులగు ననాగరిక కొండయడవికోతి మూకలచే సామాన్యజనదుస్సాధ్యంబగు వారధి గర్వమడంచి సేతుబంధన మొనర్చి యతికాయులు, నతిబలులు, నతిమాయావులు, నగు రాక్షసాధముల పోరొనర్చి సంహరించుట యమానుషకృత్యము గదా!

ఇట్టిమహనీయగుణగరిష్ఠుండును, విశుద్ధమంగళచారిత్రుండును, త్రిజగదభ్యుదయ మూర్తియును, ధైర్య శౌర్య గుణభాసురుండును, నిరుపమబాహుబల తేజోవంతుడును,భక్తపరాధీనుండునునగు శ్రీరామచంద్రమూర్తి నెల్లరు ధ్యానించుచు నామహనీయుని పవిత్రనామమేప్రొద్దును తేకగళంబుచేల నుచ్చరించుచు నాసుందరాకారుని చారిత్రముసదాసంకీర్తనము గావించుచు నిఖిలజనులును రోగదుర్భిక్షాదియీతిబాధలు లేక పరమభక్తులై మనుదురుగాక.

"ఉ॥ విశ్రుత కీర్తియైనరఘువీరుడు ధర్మదయానయాదులం
బ్రశ్రయధైర్యశౌర్యగుణభాసురుడై నిరపాయవృత్తి వ
ర్ణాశ్రమపాలనంబులు ప్రయత్నముతోనొనరించుచున్ సమో
పాశ్రయుడై జగత్త్రయనియామకశాసనమొప్పజేయుచున్॥"

ఓం తత్సద్బ్రహ్మార్పణమస్తు.
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

ఇట్లు,
శ్రీరాముడు.



ఆరాధనా విధానము

ఆరాధన పద్ధతులన్నింటిలోను మానసికారాధన కడుం గడునుత్తమోత్తమమైనది. బాహ్య పూజలెన్నియొనర్చినను మనసుబాగ్గానని పూజలు నిరర్థకములు. వానివలన భగవానుని కింతమాత్రమును దృష్టియుండనేరదు. మానసికారాధనతో నిష్టదైవము ప్రీతిజెంది త్వరలో భక్తుని మనోభీప్సితంబుల ననుగ్రహించును. పెక్కండ్రు మోసకాండ్రికాలంబున బాహ్యవేషభాషాదులచే భక్తులమనియు యోగులమనియు, సాధులమనియు లోకుల మోహింపజేసి వారివలన ననాయాసముగా కానుకల బొందుచు నిరంతరోదరపోషణపరాయణులై చిత్తభ్రాంతుల గొల్పుచుందురు. అట్టివేషధారులు దైవమునకు దూరులై లోకవిద్రోహులై నిహపరంబుల రెంటికినిగాక భ్రష్టులగుదురని జెప్పవలసియుండును.

అట్లని బాహ్యపూజ లనుపయోగంబులన జనదు. మనసు లగ్నముగాని యేపూజలైనను నిరుపయోగములు కాని బాహ్యపూజలుగూడ నావశ్యకములే; అవిమనస్సు నాకర్షించు సాధనములైయుండును. కేవల మానసికపూజలు ప్రప్రథమమున

కష్టసాధ్యమే. సామాన్యుల కందరికిని సంతటి యేకాగ్రచిత్త
ముండనేరదు. "గీ॥ చేతులారంగ శివునిబూజింపఁడేని, నోరునొవ్వం
గ హరికీర్తి నుడువఁడేని, దయయు సత్యంబులోనుగా దలప
డేని, కలుగనేటికి దల్లుల కడుపుచేటు" వివిధ కుసుమరా
జంబుల నేకరించి యిష్టదైవమును మనస్సున నిల్పి చేతు
లతోఁ బూజించుట నోటితో నా శ్రీహరికీర్తనలుబాడుట. తాళ
మృదంగాది మనోహరవాద్య విశేషంబుల బాల్గొనుటయు
పాదంబులచే నృత్యము సల్పుట మున్నగు బాహ్యక్రియలు
నిశ్చల మానసికము తోడను, నిరాడంబరముగను, ని
ష్కల్మష హృదయముతోడను సల్పిన దైవము దప్పక ప్రీతిజెం
ది యిష్టార్థంబుల నొసంగుటకు సుమంతయు
సందియముండనేరదు. ఇతరులచే తాను భక్తుండని
పించుకొనుటకు చేయు క్రియలవలన లాభమించుకయు నుండనేర
దని పునఃపునః చెప్ప వలసియుండును.

ఏకాంతభక్తి.

ధ్యానమున కేకాంతస్థలము ప్రాముఖ్యము. అనుదిన
మును యుదయంబునను సాయంసమయంబునను రెండువేళల
యందు నొక నిర్మల నిర్జన ఏకాంతస్థలంబున కేగి యచ్చట సమ
తలంబున నొక మెత్తనియాసన మేర్పఱచుకొని నిర్గుణముగనో
సగుణముగనో భగవానుని మనస్సున ధ్యానించుము. కీర్తనల
బాడుము. నీకట్టెదుట నీయిష్టదైవముండినట్లె యూహించి నీ
కష్ట సుఖంబుల నీకూర్మిచెలికానితో నెట్లు జెప్పుకొందువటులనే

భగవానునితో జెప్పుకొనుము. నీమనోవాంఛల మనవిజేసుకొనుము. నీవొనర్చినయపరాధములనన్నిం క్షమించుమని వేడుకొనుము. నీవింతవఱకు సల్పిన పాపకృత్యములకై పశ్చాత్తాపపడుము. నీహృదయమందుండిన మాలిన్యమును గడగివైవ నీయిష్టదైవము నీ హృదయపీఠమధిష్టింపుమని ప్రార్థింపుము. ఇట్టుల కొంతతడవుధ్యానము సల్పి యిట్టుల స్వస్తిచెప్పుము "లోకమంతయు శాంతి యుతమగుగాక. అధర్మమడుగంటుగాక. ధర్మముస్థాపింపబడుగాక! రాజులు ప్రజాను రంజకులగుదురుగాక. ప్రజలు రాజభక్తిపరులుగ నుందురుగాక. అందరు రామభక్తిపరులై రామరాజ్యమందువలె సుఖమనుభవింతురుగాక! ఓం శాంతిశ్శాంతి శ్శాంతిః

పూజామందిరము.

ప్రతియింటను దేవునిగదియని యొకగదిని ప్రత్యేకించుట వాడుకయైయున్నది. కానియది రానురాను నామమాత్రావశిష్టంబైనది. దేవునిగదిమిగులపరిశుభ్రముగ నుంచబడవలయును మనస్సును వెంటనే యాకర్షించు నవతారపురుషుల చిత్రపటములచే గోడలనలంకరించునది. గదిగృహోపకరణములచేగానిధాన్యము వగైరా సామానులచేగాని నింపబడరాదు. పూజానుబంధమగు పదార్థములుదప్ప మఱియొక్కటి నాగదిబ్రవేశింపనీయజనదు. గదియందొకమూల నీయిష్టదైవముయొక్క యొక చక్కని చిత్రపటముగల మందిరపురోభాగంబున నీవాసీనుండవగుట కొక యున్నతస్థలము నుంచుకొనుము. గదిని శుద్ధిచేయు పరికరముల

న్ని యున్నాగదికి బ్రత్యేకించియే యుండవలయును. ఏదినమున కాదినమే గదియుదయముననే శుభ్రపఱచుచుండు నది. శుచిర్భూతుండుగాక నెవరుగాని దేవునిగదిబ్రవేశింప గూడదు. గది నెల్లప్పుడును శాంతియుతముగను నతిపవిత్రంబుగ నుంచవలయును. దైవసంబంధమగు సత్కాలక్షేపములను మంచి ప్రసంగములును దప్ప యితర ప్రసంగములేవియును గదియందు ముచ్చటించరాదు. కోపకామ యీర్ష్యాది చెడుచిత్తవృత్తుల గదియందెంత మాత్రము బ్రకటించుట కెడమీయకుము.

ఆరాధనసమయంబుల గదినంతయు నగరువత్తులు వెలి గించి యెడనెడ సాంబ్రాణిధూపము వేయుచుండునది. మంగళ హారతి సమయంబున కర్పూరము వెలిగించునది. ధ్యానాంతము వఱకును నఖండము వెల్గుచుండవలయును. ఆరాధనానంతరము దేవునికి వివిధపదార్థములు నైవేద్యమర్పించి భక్తులందఱు నా ప్రసాదంబుల పరమ ప్రీతితో స్వీకరించి యారగించునది.

నిష్కామభక్తి.

నిష్కామభక్తి వలననే భగవంతుండు సాక్షాత్కరించు నది. కామభక్తివలన సాక్షాత్కారము గలుగదు. ఏకోరికతో నైతే ధ్యానము సల్పుదుమో యాకోరిక మాత్రమే ఫలించును. కోరిక ఫలించిన యనంతరము భగవానుని మఱచి తిరుగ కష్టముల పాలగుచుందుము. కోరికలచే దైవము నారాధించు భక్తి వర్తకము వంటిది. "నాకీకోరిక దీర్చిన నీకింతకానుక సమ ర్పించెదను." అనునది భగవానునితో బేరమాడుటగాక మఱే

మగునా? అట్టివాడు నిర్మల మనస్కుడుగాక పెనుగాలియుచే
సముద్ర తరంగంబుల చిక్కుకొట్టుకొను నావచందంబుననే
యుండును. అయినను కామభక్తియే యభ్యసనము పూర్వ
పుణ్యవశంబున నిష్కామభక్తిగ మారవచ్చును. కావున భక్తి
లేనివానికంటె కామభక్తుడు మేలుగనియే జెప్పవచ్చును.
అయినను మోక్షేచ్ఛగలవారు నిష్కామభక్తినే యభ్యసిం
చుట సర్వోత్కృష్టము. ఒకానొకయొక మనకోరికలు నెరవేరు
టెట్లాలని ప్రశ్నింపవచ్చును. కల్పవృక్షము గలదు. నీ
కేదేని యొక కోరిక కలిగినప్పుడెల్ల దాని చెంతకేగి, "వృ
క్షరాజమా! నా యీ సంకల్పమును దీర్పుమా" యని వేడి
నంతనే నీవు సఫలీకృతమనోరథుండవై వెడలిపోదువు. కోరిక
గలిగినప్పుడెల్ల వృక్షరాజము చెంతకు వెళ్ళి యడిగితీరవలె
దువు. కాని మా ప్రభువు మొక్కలకు కల్పవృక్షమే నీ
స్వాధీనమానవ్యంలో [illegible] భగవా
నుడు కల్పవృక్షమునకేనాడు. అనన్యనిష్కామభక్తిచే
తోడ నా పరాత్పరుని [illegible] "స్వామీ!
నీభక్తి దప్ప నాకు మరేదియు [illegible] నాకీ
లోకమందు దేనియందు నాసక్తి లేదు. నీయందు నిర్మలనిశ్చల
చిత్తమే యుండవలెనుగాని నాకేమియు వలదు. నిన్ను గాంచుటయే నా
ముఖ్యోద్దేశము. నీవు నన్నెల్లప్పుడును నీసాన్నిధ్యమందుంచు
కొనిన నీ లోకకష్టము లేవియును నన్ను చలింపజేయ నేరవు. నీవు
నావాడవైన యీ సంసార సముద్రమును దాటుటనాకొక లెక్క
లోనిదై యుండ నేరదు. నీకృపనాయందుంచిన యీ దుఃఖవారా

శిని శాశ్వతానందాంబుధిగ మార్పగలను. నీజ్ఞాన తేజస్సు నా యందు బొడసూపిన నన్నావరించిన దట్టమైన యజ్ఞానతిమిరము పటాపంచలౌనుగాదే! కనుక నోభక్తపరాధీనా! ఇదిగో నాసర్వమును నీకర్పించుచున్నాడను. నా శరీరము నీది; నామనసు నీది; నాహృదయమునీది; నా గృహము నీది; నాభార్యాబిడ్డలు నీవారలు; నాపరివారము నీపరివారము కాన వీని నన్నింటిని గై కొనిపావనవంతంబులుగ జేయుము. సర్వమును నీకర్పించితి. నీ ప్రేమదప్ప వేరు నేనొల్లను. నన్నేమి జేసినను జేయుము. నిన్ను మాత్రము నేను వీడను. నీవు నాకు సాక్షాత్కరించి నీ నిజస్వరూపము జూపించునంతవఱకును నాకు విరామముండదు. అంతదనుక నాకు శాంతిగలుగనేరదు. అని యనుదినమును నిరంతరమును మననమొనర్పుము.

ఇతరులు నిన్నుగూర్చి యేమైనయనుకొననిమ్ము. వారలదూషణ భూషణములకును నిగ్రహానుగ్రహములకును, నిరసన తిరస్కార పరిహాసములకు నీవెంతమాత్రముగాని సరకు సేయ యకుము. లోకులు కాకులు ఈ నిముసమందు భూషించెదరు మఱు నిమిషమందే దూషించెదరు. మనుజుని యదార్థతత్వమితరులు గ్రహించ లేరు. నీయిష్టదైవమే నీయంతస్సునెరుంగ గలిగినవాడు. నీచిత్తమందుద్భవించు నేవృత్తినిగాని ఆమహాత్ము డెరుంగును. ఆయన సర్వాంతర్యామిగాన ఆయనకు మరుగుండ నేరదు.

నీమార్గముయొక్క యుచితానుచితములు నీవే జక్కగ వితర్కించుకొని యుచితమని నీకు దోచిన దానిని యవలంబిం

పుము. అటుల యవలంబించిన మార్గమును వీడక ధీరచిత్త ముతో నీగమ్యస్థానము నీవు జేరువరకును నీ కెన్ని యాటంకములుదగిలినను, యెన్ని యిడుములు ప్రాప్తించినను, యెన్ని యిక్కట్టులు సంభవించినను వాని నెల్లనీపట్టుదలను పరీక్షించుటకై నీయిష్టదైవముచే ప్రేరేపింపబడిన భగవత్ప్రసాదంబులుగ భావించి వానికి చలించక నభ్యాసమునల్పిన నీయిష్టదైవము నీకు సాక్షాత్కరించును. భగవానుడు నీస్వాధీనమగును. భక్తచింతామణియగు న్శ్రీయఃపతియే నీస్వాధీనమందుండ నీకు కొదువయేముండును. భగవత్సాక్షాత్కారముగలిగిన బిమ్మట నీ వెట్టి వృత్తి నవలంబించినను యేకార్యము బూనినను సంకల్పించినంత మాత్రంబుననె నిర్విఘ్నముగ నెరవేరుచుండును. నిన్నెట్టిపాపముగాని యంటనేరదు. సర్వపాప భక్షకుండైన యీశ్వరుడు సదా నీసాన్నిధ్యమందుండ పాపమునిన్నెట్లంటగలుగును. భక్తచింతామణినీకరతలామలకమై యుండ నీకలభ్య పదార్థమొక్కటియైనను యుండునా? కనుక నిష్కామభక్తి యవలంబించి యీశ్వరసాక్షాత్కారము బొందుము. ప్రప్రథమమున ప్రతిమానవుడు చేయదగినపనియిదియె. ఈశ్వర కృపగలిగిన నిహపరసుఖములు రెండును నీకు సులభసాధ్యములే.

ఇరువురు సన్న్యాసులొక యడవియందు రెండు కుటీరంబు లేర్పరచుకొని చెరొకదానియందు దేహయాత్రను గడుపుచుండిరి. వారికి రాత్రిపూట దీపమునకు జముదు లేదాయెను. వారు రెండాముదపు గింజల నెటులనో సాధించి రెండు పాదులనుజేసి చెరియొకటిని బాతిపెట్టిరి. అందొకడు స్వామినిగూర్చి యిటుల

ప్రార్థించెను. "దేవా! ఈగింజను నేను చముదుకొరకు పాతి పెట్టితి. ఈగింజను మొలిపించి ఆమొలకను పోషించి కాయలను గాయించు భారమంతయు నీదే. ఏమార్గమున దానిని నీవు వృద్ధికిదెచ్చెదో నాకంటె నీకె బాగుగ నెఱుక. నేను జేయదగిన కృషి జేసితి. తర్వాత నీచిత్తము"ని యూరకుండెను.

భగవానుడు వాని మొఱయాలకించి సకాలమునకు నాయంకురమునకు గావలసినంత వర్షమును గురిపించి శీతోష్ణముల ఋతుధర్మానుసారంబున నొసగి చెట్టును జేసి కాయలుగాయించి ఫలింపజేసెను. సన్యాసి దానిని సేకరించి చముగుదీసికొని సఫల మనోరథుండాయెను.

ఇకను రెండవసన్యాసిగూడ మంచి నేలను జూచి యొరువు వేసి పాదు చేసి విత్తునందు బాతిపెట్టి దేవునిగూర్చి యిట్లు వేడుకొనెను. "దేవా! నేనిచ్చట విత్తనమును బాతిపెట్టితి. దానికిప్పుడు వర్షముగావలయును, కనుక నిప్పుడొక వర్షము గురియుమని వేడుకొనెను. వెంటనే మంచివర్షము గురిసెను. కొన్నినాళ్ళకు గింజ మొలకెత్తెను. వర్షము గావలయునని తనకు దోచినప్పుడెల్ల వర్షము దైవమును వేడి కురిపించుకొనుచుండెను. చెట్టు దినదినమునకు వృద్ధిగాంచి మొదటివాని చెట్టుకంటెను చాలా యెత్తునకు బెరిగెను. కాని యెంతయెదిగినను కాయ పిందెలు కాకుండెను. చివరకు నా చెట్టు ఫలించకనే నశించెను. సన్యాసి తనతోటివాని చెట్టు ఫలించి తనచెట్టేల ఫలించలేదని చేయుచు నుండిన నానుక జ్ఞానిని ప్రశ్నించెను. ఆజ్ఞాని యిరువుర ప్రార్థనావిధానము వానివలన జక్కగనెఱింగి యిట్టుల జెప్పెను.

" మొదటి సన్యాసి గింజను పాతిపెట్టి తతిమ్మా పనియంతయు యీశ్వరునికే విడిచి పెట్టినందున సర్వజ్ఞుండగు నా పరాత్పరుండు జెట్టున కెప్పటెప్పటికేమి గావలయునో వానినెల్ల నొసగి దాని వృద్ధిభారమంతయు తనయందే తన భక్తుడునై చినందున దానిని క్రమముగ ఫలింపజేసె. నీవన్ననో మొక్కయొక్క క్షేమము భగవంతునియందిడక నీయందే యుంచుకొని దాని వృద్ధికర్తృత్వము నీవే వహించి దాని కెప్పటెప్పటికేమి యావశ్యకమని నీకు దోచెనో దానినెల్ల [illegible]వమును నేడి బొందితివి. దానిని పెంచు విధానము భగవంతునికే తెలియుఁగాని నీకెట్లు తెలియుటకయగును ?

ఎవరెవరికి నేమేమి గావలయునో తరుణావ్రతలననుసరించి ఆయన జీవకోటికి నొసంగి బ్రోచుచుండును. పని జేయుట యే మనవంతుగాని దానిఫలింపజేయుట మన వంతు గాదు. అది భగవానునివంతు మనము జేయదగిన కృషి జేసి ఫలిత మీశ్వరుని కర్పించవలయును. తిరిగి నీవు మఱియొక గింజను పాతిపెట్టి దానివృద్ధి క్షయముల భారము భగవానునికివదలియూరకుండి జూడుము. పొమ్ము అని జ్ఞానిచే బోధితుండై మఱల నొక గింజను పాతిపెట్టి జ్ఞాని జెప్పినటుల జేసి కృతకృత్యుండయ్యెను.

చదువరు లీ కథయందలి తత్వమెఱింగి యెఱిగిన దానిని మఱువక ననుష్ఠించెదరు గాక! నిష్కామభక్తు డిహమును స్వర్గముగ జేసికొనగలుగును. విచారించిచూచిన సుఖదుఃఖములు మనస్సునందున్నవి గాని వస్తువాహనాదులయం దెంత మాత్రము లేవు.

ఈతత్త్వమెఱింగి యనుష్ఠించు నాతడే ధన్యాత్ముడు, అతడే పురుషపుంగవుండు, అతడే జన్మసాఫల్యుడు. ఇహాపరములు రెంటికిని హక్కుదారు డాతడే. ఎల్లరు నిష్కామభక్తిచే నాపరమపురుషు నాశ్రయించి జననమరణ దుఃఖములం బొరయక పరమపదవి నధిష్ఠింతురుగాక!

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః

శ్రీరాముడు,

రామాయణాంతరార్థము.

రాముడుపరమాత్మ; సీత మాయాప్రకృతియుతమైన జీవుడు; జీవుడు భగవానుండగు పరమాత్మ సాన్నిధ్య మందున్నంతవరకును నెట్టియాపదనెఱుంగక పరమానంద భరితుండై యుండును. పూర్వకర్మవశంబున నాజీవుడు యెడనెడనిత్యసుఖదాయకమును పరమభద్రోపేతంబునునగు నాపరమాత్మ సాన్నిధ్యమువీడి పరమాత్మకు దూరస్థుండై దేహమే తానను దేహాత్మబుద్ధి గలవాడగును. ఈదేహప్రాప్తియే లంకాప్రాప్తి.

దేహప్రాప్తిజీవుడెప్పుడుబొందునో యప్పుడే దేహస్వాభావికజన్యంబులగు కామక్రోధాది దుర్గుణంబులకు లోనగును. ఇంద్రియములచే జయింపంబడినవాడగుచున్నాడు. కామక్రోధములే రావణ కుంభకర్ణులు; తక్కిన రాక్షసమూక మిగిలిన యింద్రియ వికారములు.

దేహాత్మ బుద్ధిగలిగి భయంకరేంద్రియ వికారంబులకు లోనై యెండమావులంబోలు సుఖదుఃఖములచే నిరంతరపీడలం జెందుచు కడునస్వతంత్రుండై పరితపించి పరితపించి యెట్టకేలకు తనభ్రాంతిని దెలిసికొని "ఆపరమాత్మసాన్నిధ్యము వీడినందున గదా నాకిట్టి దురవస్థ సంభవించెన"ని యెంచి వివేకవంతుండై పరమాత్మ కొరకు విలపించును. ఇదియే సీతావిలాపము.

"ఎల్లప్పుడు నన్నెడబాయక నా వెనువెంట నన్ననుగమించు నాభక్తుండగు జీవుడు నన్నువీడి తన యజ్ఞానముచే వెడలి పోయినాడు. పాప మెట్టియిడుములనొందుచున్నాడో గదా! ఎంతటి భ్రాంతియతనికి నావరించెను. నేనెంత బోధించినను వినడాయెను. లేడియను మాయాప్రపంచమును జూచి భ్రాంతిజెందెను. నన్నెడబాసెను. ఆపదలగుందుచుండెను. ఎట్లయిన నాతని నన్వేషించి తిరిగి నాసాన్నిధ్యంబున జేర్చుకొందునుగాక" అని జీవునికొఱకు జీవునికంటె నెక్కుడుగ పరితపించును. అహా! పరమాత్మ యెంత దయాళువోగదా! ఇదియే రాము విలాపము.

అంతట పరమాత్మయగు రాముడు జీవాత్మయగు సీతను తనచెంత జేర్చుకొన నుత్సహించి హనుమంతుండగు నొక గురువును ప్రేరేపించి సీతకడకంపును. గురువు జీవునికడకేగి పరమాత్మ తనయందు వాత్సల్యము వీడలేదని ధైర్యము జెప్పి తిరిగి పరమాత్మ సాన్నిధ్యంబున జేర్చుయుపదేశ వాక్యమొసంగును. ఈగురువాక్యమే ముద్రిక. ... ...

జీవుని విలాపము పరమాత్మ హనుమంతునివలన విని తడవుసేయక లంకకరిగి కామక్రోధాది రాక్షస వర్గమును దునుమాడి జీవునిచిత్తశుద్ధి పరీక్షించి (సీత యగ్నిప్రవేశము) తనసాన్నిధ్యంబున జేర్చుకొనును. తనయందైక్యమును చేసికొనును.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఆపదుద్ధారకస్తోత్రమ్.

ఆపదామపహర్తారం, దాతారం సర్వసంపదాం।
లోకాభిరామం శ్రీరామం, భూయోభూయో నమామ్యహం॥
ఆపన్నజనరక్షైకదీక్షాయామితతేజసే
నమోస్తు విష్ణవే తుభ్యం, రామాయాపన్నివారిణే ॥ఆపదా॥
పదాంభోజరజస్స్పర్శ, పవిత్రమునియోషితే
నమోస్తు సీతాపతయే రామాయాపన్నివారిణే ॥ 2
దానవేంద్రమహామత్త, గజపంచాస్యరూపిణే
నమోస్తు రఘునాథాయ, రామాయాపన్నివా 3
మహిజాకుచసంలగ్న కుంకుమారుణవక్షసే
నమః కల్యాణరూపాయ రామాయాపన్నివారిణే । 4
పద్మసంభవ భూతేశ మునిసంస్తుతకీర్తయే
నమో మార్తాండవంశ్యాయ రామాయాపన్నివారిణే॥ 5
హరత్యార్తిం చ లోకానాం, యో వా మధునిషూదన
నమోస్తు హరయే తుభ్యం, రామాయాపన్నివారిణే॥ 6
తాపకారణసంసార, గజసింహస్వరూపిణే
నమో వేదాంతవేద్యాయ, రామాయాపన్నివారిణే॥ 7
రంగత్తరంగజలధి, గర్వహృచ్ఛరధారిణే
నమః ప్రతాపరూపాయ, రామాయాపన్నివారిణే ॥ 8
దారాసహితచంద్రావతంసధ్యాతస్వమూర్తయే
నమస్సత్యస్వరూపాయ, రామాయాపన్నివారిణే॥ 9
తారానాయకసంకాశ, వదనాయమహౌజసే
నమోస్తుతాటకాహంత్రే, రామాయాపన్నివారిణే॥ 10

రమ్యసానులసచ్చిత్ర,కూటాశ్రమవిహారిణే
నమస్సౌమిత్రిసేవ్యాయ, రామాయాపన్నివారిణే॥ 11
సర్వదేవాహితాసక్త దశాననవినాశినే
నమఃకలుషసంహర్త్రే, రామాయాపన్నివారిణే॥ 12
రత్నసానునివాసైక, వంద్యపాదాంబుజాయచ
నమస్త్రైలోక్యనాథాయ, రామాయాపన్నివారిణే॥ 13
సంసారబంధమోక్షైక, హేతునామప్రకాశినే
నమఃకలుషసంహర్త్రే, రామాయాపన్నివారిణే॥ 14
పవనాశుగసంక్షిప్త మారీచాదిసురారయే
నమోమఖపరిత్రాత్రే, రామాయాపన్నివారిణే॥ 15
దాంబికేతరభక్తౌఘ, మహదానందదాయినే
నమఃకమలనేత్రాయ, రామాయాపన్నివారిణే॥ 16
లోకత్రయోద్వేగకర, కుంభకర్ణశిరశ్ఛిదే
నమోభీషణరూపాయ, రామాయాపన్నివారిణే॥ 17
కాకాసురైకనయనహరల్లీలాస్త్రధారిణే
నమోభక్తైకవంద్యాయ, రామాయాపన్నివారిణే॥ 18
భిక్షురూపసమాక్రాంత, బలిసర్వైకసంపదే
నమోవామనరూపాయ, రామాయాపన్నివారిణే॥ 19
రాజీవనేత్రసుస్పంద, రుచిరాంగసురోచిషే
నమఃకైవల్యనిధయే, రామాయాపన్నివారిణే॥ 20
మందమారుతసంవీత, మందారద్రుమవాసినే
నమఃపల్లవహస్తాయ, రామాయాపన్నివారిణే॥ 21
శ్రీకంఠచాపదళన, ధురీణబలబాహవే
నమస్సీతానుషక్తాయ, రామాయాపన్నివారిణే॥ 22

రాజరాజసుహృద్యోషా, ర్చితమంగళమూర్తయే
నమ ఇక్ష్వాకువంశాయ, రామాయాపన్నివారిణే॥ 23

మంజులాదర్శవిప్రేక్ష, ణోత్సుకైకవిలాసినే
నమః పోషితభక్తాయ, రామాయాపన్నివారిణే॥ 24

భూరిభూధరకోదండ మూర్తిజ్ఞేయస్వరూపిణే
నమః ప్రతాపరూపాయ, రామాయాపన్నివారిణే॥ 25

యోగీంద్రహృత్సరోజాత, మధుపాయమహాత్మనే
నమోరాజాధిరాజాయ, రామాయాపన్నివారిణే॥ 26

భూవరాహస్వరూపాయ, నమోభూరిప్రదాయినే
నమః కోమలదేహాయ, రామాయాపన్నివారిణే॥ 27

యోషాంజలివినిర్ముక్త, లాజాంచితవపుష్మతే
నమస్సౌందర్యనిధయే, రామాయాపన్నివారిణే॥ 28

నఖకోటివినిర్భిన్న దైత్యాధిపవక్షసే
నమోనృసింహరూపాయ, రామాయాపన్నివారిణే॥ 29

మాయామానుషదేహాయ, వేదోద్ధరణహేతవే
నమోస్తుమత్స్యరూపాయ, రామాయాపన్నివారిణే॥ 30

మితిశూన్యమహాదివ్య, మహిమ్నేమానితాత్మనే
నమోబ్రహ్మస్వరూపాయ, రామాయాపన్నివారిణే॥ 31

అహంకారేతరజన, స్వాంతసౌధవిహారిణే
నమోస్తుచిత్స్వరూపాయ, రామాయాపన్నివారిణే॥ 32

సీతాలక్ష్మణసంశోభి, పార్శ్వాయపరమాత్మనే
నమః పట్టాభిషిక్తాయ, రామాయాపన్నివారిణే॥ 33

ఇతి శ్రీ అగస్త్యసంహితాయాం ఉమామహేశ్వరసంవాదే
ఆపదుద్ధారకస్తోత్రపఠనం నామ ఏకత్రింశోఽధ్యాయః.
ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.

శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః.

రామశతకము.

---

౧. కం॥ శ్రీ సీతావనితాయుత
భాసుర వామాంకసీమ భవ్యసునామా
వాసవసన్నుతధామా
దాసులపాలింటి సుగుణధామా రామా॥

ఎడమతొడపై నెల్లప్పుడు నెడబాయకయుండు మాయాప్రకృతి యనియెడు సీతచే విరాజిల్లినో రామా! 'రామ'యను నీనామమెంత మంగళప్రదమైనది. దానిని స్మరించగ స్మరించగ నదియొంటి మాహాత్మ్యముగలది యగును! ఆహా! నీ దివ్యనామామృతాస్వాదనముచేఁ గదా సల్పు నిభృత్తి డమ్మృతమును గ్రోల గలుగుచున్నాడుగదా! గాంభీర్యసహ్యశాంత గుణసమూహ సద్గుణో పేతుండవగు నో రామా! నీసద్గుణంబుల నాకొసంగి నన్ను సదా బ్రోవుము.

౨. మేరుధరాధరధీరా
ధారాధరనిభశరీర ధర్మవిహారా
వారధి గర్వవిదూరా
సూరాన్వయదుగ్ధవార్ధిసోమా రామా॥

మేరుపర్వతమువలె గంభీరాకృతిగలిగి నీలమేఘచ్ఛాయబోలు చక్కని దేహచ్ఛాయచే నొప్పి ధర్మాచరణమందే నెల్లప్పుడును దీక్షగలిగి సముద్రగర్వము నడంచి పుణ్యాతమంబైన రఘువంశమనెడు పాలసముద్రంబునకు చంద్రుడైన రామా!

రామశతకము

3. రామా జనకామ! మహో
   ద్దామ! గుణస్తోమధామ! దనుజవిరామా!
   కామారి వినుతనామా!
   భూమిజాలలామ! నన్ను బ్రోవవె రామా!

స్త్రీల మోహింపజేయు [illegible] భక్తుల మనంబుల రంజింపజేయు స్వామీ! సద్గుణపుంజమా! నాయొక్క యీ [illegible] యా కామక్రోధాది దుర్గుణంబులనెల్ల సంహరించి నా మనస్సునను [illegible] నన్నుద్ధరింపుమా..

౪. రంగా! విహంగరాజతు
   రంగా! సుగుణాంతరంగ! రాజితకరుణా
   పాంగా! భుజంగతల్పశు
   భాంగా! కరకమల ధృతశరధరంగా! రామా!

౫. శరణాగత శరణాతత
   కరుణా వరుణాలయుడవు గావున యుష్మ
   చ్చరణంబులు భవశరనిధి
   తరణంబులటంచు మదినిదలంచెద రామా॥

శరణాగత - [illegible] రక్షించువాడా, ఆతత - విస్తారమైన, శరణ - శరణుజొచ్చినవారిని, కరుణా వరుణాలయుడవు - దయాసముద్రుడవు, గావున నీయొక్క - పాదాబ్జములే యీ సంసారసాగరమును దాటుటకు తెప్పలయ్యెలని యెంచితిని.

౬. తమ్ములు నీవును దివ్య శ
   రమ్ములు చాపంబులూని గ్రమ్మక నెమ్మిన్

మిమ్ముల నమ్మిన మమ్ముల
యిమ్ములిక విడంగమీకు నుచితమె రామా॥

శ్రీరామా! నీవున్ను యాగుజాలున్ను దివ్య బాణములచేతో నీ భక్తుల నెల్లప్పుడు ఆపదనుండి రక్షించుచుందువని మా నమ్మకము. అట్టి మిమ్ము శ్రద్ధరించక నీకష్టపరంపరలనుండి తొలగించక, మమ్ముల గెంటివేయుట నీకు దగునే.

౭. పారద, నారద, శారద
నీరద, డిండీర, హీర, నీహార, శర,
స్ఫారదరహాసగుణసం
స్ఫూర్తితహారిదంత భూనభోభగ రామా॥

పారద - పాదరసము, నారద - నారదుడు, శారదనీరద - శరత్కాలమేఘము, డిండీర - నురుగు, హీర - వజ్రము, నీహార - మంచు, శర - రెల్లు, మొదలగు వస్తువుల ధావళ్యమును గోలిన, స్ఫార - ఎక్కువైన, దరహాసగుణ - చిరునగవుతో స్ఫూర్తి - ప్రకాశించిన, హారి దంత - దంతములగల, భూనభోభగ - భూమ్యాకాశముల నిండిన, రామా.

౮ శర, దర, శరదంబుద, సుర
తరువర, నిర్జరసరిత్, సుధాకర, విలస
త్పురహర, హరగిరి గిరిచర,
చరదమరుతర విమలకీర్తి సాంద్రా రామా.

శ్రీరామా! నీయొక్క స్వచ్ఛమైన, వ్యాపకమైన, యశస్సు, శర - రెల్లు, దర - శంఖము, శరదంబుదము - శరత్కాలమేఘము, హరగిరి - కైలాసము, గిరిచర - వజ్రము మొదలగువాని నిర్మల ధావళ్యమును బోలి ప్రకాశించుచున్నది కదా.

౯. కుందాభరద! ముకుందా!
సుందరవదనారవింద! సుజనానందా!
నందకధర! గోవిందా!
బృందారక వినుత, సుగుణ బృందా రామా.

హే ముకుందా! కుంద - మల్లెపూలతో, ఆభ - సమానమైన, రద - మునిపండ్లు గల వానివి, అతి సుందరమైన ముఖపద్మముతో నొప్పు వానివి, సత్పురుషుల కానంద మొనఁ గూర్చు వానివి, నందకమును ధరించిన వానివి, సమస్త బృందారకులచే, స్తోత్రము చేయబడు వానివి, సుగుణములకు పుంజమైన వానివి.

౧౦. దాశరథీ! ఘనతరకరు
ణాశరధీ! భువనభవన, నాగాశరథీ!
ఆశరధీరవినశ భు
జాశరధియుగాంత సమర సాహస రామా.

దాశరథీ - దశరథుని కుమారుఁడా! ఘనతరకరుణా శరధీ - మిక్కుటమైన దయకు సముద్రము వంటి వాఁడా, భువన భవన - యీ విశ్వమే యిల్లుగా గల వాఁడా, నాగ - పాములనే, అశ - అశనముగా గల అనగా భోజనముగా గల గరుత్మంతుని, రథీ - వాహనముగా గల వాఁడా, ఆశర ధీర - ధీరుఁడైన, ఆశర - రాక్షసులను, వినాశ - అంత మొందించు నంతటి భుజాశరధీ - భుజములయందు అంబులపొది గలవాఁడా; యుగాంత సమర సాహస - ప్రళయ కాల యుద్ధమునకు సాహసించునంతటి పరాక్రమమూర్తి!

౧౧ మందరగిరి కందుకధర
సుందరతరకుంద బృందసురుచిర రద యా

నందకగ, సునందకధర
చందన లిప్తాంగ భక్తచంగన రామా.

మందర పర్వతమును బాతిగా చేతధరించితివి సుందరమైన మల్లె మొగ్గల బోలు గోళ్ళు గలవాడ. భక్తులకు మందానందము గలుగజేయు వాడవు, చందనమును [illegible] పూసినవాడవు, భక్తులను చందనము వలె హాయి నొసగువాడ.

౧౨ రామాయ! సర్వజగద్రక్ష
రామాయ! సురా మదవిరామాయ! రమా
రామాయ! విబుధ విహారా
రామాయ! నమోయటంటి రఘువర రామా॥

[illegible] సురారామదవిరామాయ! రమా [illegible] మదమణచి [illegible] ములను [illegible] జేయుదువాడ! [illegible] దానవుల [illegible] మిగుల [illegible] రామా! [illegible] ముల సంహారము [illegible] నమస్కారము.

౧౩ హలకులిశాంకుశ పిధయవ
జలజధ్వజ చక్రచాప జలచరశిఖరా
ఖలుగలిగిననీ మృదుపద
జలజంబులు జూపు జనకిజధవ రామా.

నాగలి, వజ్రము, [illegible], రథము, [illegible], పద్మము, చక్రము, ధ్వజము, చాపము, మత్స్యము [illegible] మొదలగు శుభ్రరేఖలు గల నీ మృదుపాదపద్మములను [illegible] చూపుము.

౧౪ దండము గైకొను మండన
దండము కోదండపాణిదండం బభవా

దండం బండజవాహన
దండము వేదండ వరద దండము రామా.

రఘువంశదీపకుండవగు రామా! నీకు నమస్కారము; దుష్టజనయమదండ కోదండధరా! నీకు నమస్కారము, జననమరణరహితా! నమస్కారము, పక్షివాహనుండవైన సర్వలోక పరిపాలనాధ్యక్షా! నమస్కారము, సంసారకాసార నిమగ్నుండనై కామక్రోధాద్యరిషడ్వర్గమను మకరంబుచే బీడింపంబడి మోహాంధకార బద్ధుండనై యందుండి విడిపించుకొను తెలివి గానక దీనతతో నిన్ను గూర్చి మొఱలిడు దేహియును ననుగజంబునకు సంసారబంధ విమోచనము గావించి నిత్యానందసుఖం బొసంగినవో రామా నీకు నమస్కారము.

౧౫ అందంబుగ నానేరుపు
చందంబునగూర్చి కందశతకంబును లిం
పొందుగ నర్పించెద నా
నందముగాగొనుము లోకనాయక రామా॥

సప్తభువనముల పరిపాలించు రామా! నాచేతనైనచందమున నీ కర్పించుటకై నూరు కందపద్యముల రచించినాడను. ఆ పద్యము లను పుష్పము లచే నీపాదముల నర్చించ నెంచితి. కాన నామీద యనుగ్రహముంచి వానిని గైకొని నన్నానందింప జేయుమా.

౧౬ శ్రీదంబులు నిగమాంతా
మోదంబులు నిఖిలలోక మోదంబులు నీ
పాదంబులు జూపవె నా
ఖేదంబులు బాయ మౌనిగేయా రామా॥

తాపసోత్తము లెవ్వని సద సంకీర్తనము గావించుచుందురో యట్టి శ్రేష్ఠమాన్యయశుడవైన రామా! అష్టైశ్వర్యప్రదములును, వేదవేదాంగ

ములచే కొనియాడబడుచుండినియును, అఖిలలోకకాపాండకరంబులు నగు నీ పాద పద్మముల సందర్శనభాగ్యము నాకు లభింపజేయుమా.

౧౭ మాతవు భ్రాతవు నీవే
దాతవు నేతవునునీవే త్రాతవునీవే
జేతవు ధాతవు నీవని
నాతోయాన తలచికొలచినాడను రామా॥

[illegible] ! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
భజంచెద.

౧౮ సురగరుడ ఖచరవిద్యా
ధరకింపురుష [illegible] [illegible] కిరముఖ్యుల్ మా
నుగ తమ నీమామాంబున
[illegible] లేగటంచు దలచెద రామా॥

[illegible] ! [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాది [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

౧౯ శరణాగత శరణాగత
కరుణావరుణాలయుడవు గావున యుష్మ
చ్చరణాంబుజ భవశరనిధి
తారక [illegible] మదినిదలచెద రామా॥

[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
వాడనై [illegible] [illegible] [illegible] [illegible] నాకు [illegible]
[illegible] [illegible] సఖా! [illegible] [illegible].

౨౦ నగపతి తనయానుత! ప
న్నగపతి మృదుతల్ప! రజతనగపతివరదా!
నగపతిసన్నుత! నీదగు
నగుమొగమిక జూపనగును నగధర రామా.

హిమవంతుని పుత్రిక యగు పార్వతి చెన్నుతి స్తోత్రము జేయువాడా, యెవ్వడు ఆదిశేషుడనే మృదుపాన్పుగా గలవాడవు, కైలాసవాసు డైన శివదేవుడెవ్వని స్తోత్రము చేయుచుండునో, యింద్రుండెవ్వని నుతి యొనర్చుచుండునో, నట్టి సుగుణాభిరామా! రామా! నిప్రసన్నమైన మిక నైనను నాకు దర్శనమొసగి రక్షింపుము.

౨౧ కంటిని నాదారి నీవని
కుంటిని మదినంటి వేడుకొంటిని యిదె నీ
బంటుకు బంటను పిలువవె
నంటిని నను గరుణజూడుమంటిని రామా॥

శ్రీరామచంద్రా! నీవే నాదిక్కని నమ్మి కొలుచుచున్నాను. నను దాసానుదాసునిగా నేలుకొమ్మని పలుమారు వేడుకొంటిని. నను కరుణ జూడుమని మొరపెట్టుకొంటిని. నన్ను కాపాడుము స్వామీ! దయజూడుము.

౨౨ కోరితిని నీదు నీయండను
జేరితి నా యెడల జాగుసేయకుమని నే
సారితి సారెకు నిన్నే
దూరితి నన్నుబ్రోవు దురితదూరా రామా॥

ఓ యదునాథా! రామప్రభూ! నాకు సర్వస్వము నీవేనని దృఢముగ నమ్మితిని. నిన్నే కోరితి. నీదాపునకే జేరితి. ఓ దీనరక్షకా! నిన్ను గురించి వేడివేడి వేసారితిని. నిన్ను దూషించినట

నాయజ్ఞానమేగాని నియుకేతువుగాదని గ్రహించితిని. కరుణాసింధూ! ఇకనై నను న న్ననుగ్రహించి బ్రోవుము. రక్షింపుము.

౨౭ వింటిభవద్గుణమహిమలు
కంటిభవార్ణవము దాటగంటిని మేలై
కొంటిని మీ భక్తియు ము
క్కంటికి గనరాని పదవి గంటిని రామా॥

ఓ భక్తపరాధీనా! తమ మహిమాన్వితగుణములు విని యీ సంసార సముద్రమును దాటు నుపాయ మెరింగిలిని. తమయందు చలించని భక్తియే యింగులకు తరుణో సాయమని యెంచితి. ఆ శివమహాదేవునికి సైతము పొంద రాని యత్యుత్తమపదవిని పొందితిని. ధన్యోస్మి. ధన్యోస్మి.

౨౮ కొలచితి నీపాదంబులు
నిలచితి నీభక్తియందు నేరుపుతోడన్
దలచితి నీశుభనామము
వలచితి నీరూపుజూపవలదే రామా॥

సదా నీపదభక్తపరుండనైయుంటిని. నీ సేవయందె కాలము గడపు చుంటిని. నీయందె నిశ్చలభక్తియు గ్గొండనైతి. నీమంగళనామమునె సదా స్మరించుచుంటిని. నీదివ్యసుందర స్వరూపమునె కామించితిని. అట్టి నాకు నీవు ప్రత్యక్షము కావలదా? రామా.

౨౯ ఓడగు విమతులగూడను
వీడను నినుజూడమదిని వేడుకపడుచు
న్నాడను కృపతోడను నీ
వాడను కొమ్మింక నొరులఁబాడను రామా॥

సముద్రతరంగహతులచే నొకప్పుడల మున్నుందుచు నొకప్పుడు పైకల గూలుచు ప్రక్కలకు నూగుచు యెట్టకేలకు మునుంగు యోటి నావ

చంచమున సుఖదుఃఖములచే సదా పీడింపఁబడు నజ్ఞానులైన బుద్ధిహీనుల మైత్రి నే నొల్లను. సదా పరమసుఖమొసఁగూర్చు నీమైత్రిని నేను వీడను. నీ నిరాకార నిర్గుణ దివ్యస్వరూపమును గాంచుటయే నాపరమావధి. కనుక నో దేవా! న న్ననుగ్రహించి నన్ను నీవాడనుగ భావించి కాపాడుము.

౨౬ చపలాత్ముఁడ నపరాధిని
జపతపములు జరుపలేని జడుఁడను నాపై
నెపమెన్నకుమని మ్రొక్కెద
కృపజూడవె నన్మునీంద్రగేయా రామా॥

ఓ రామా! నామనసు మిగుల చలించు స్వభావము గలదైయున్నది. నేననేక యపరాధముల జేసితిని. యెఱిగి చేసినవె యనేకము. ఇక నెఱుగక చేసిన దుష్కృత్యము లెన్నియుండునో గదా! ఏతత్పాపనివృత్తికొఱకు జపతపములు సల్పుదునన్న మనసు చాంచల్యమైనది. శరీరమా మిగుల దుర్బలమైనది. సంసారయాతిబాధలా మెండు. నీవుదప్ప నాకింకేదిదిక్కు? ఓ ఆపద్బాంధవా! మందబుద్ధి, జడుడు, పాతకి వీడని నన్ను సరసించక నీదరిజేర్చి నా భయమును బోనాడుమా? నాకు శరణ్యమగుమా.

౨౭ అనుదినమును నామనమున
నినునమ్మినవాడననుచు నే మొఱలిడగా
వినివిననివానియనువున
కనికననట్లుండనేల గావవె రామా॥

స్వామీ! ప్రత్యహరహమంచును నిన్నే నమ్మితిని. నన్ను బ్రోవుమని యతి దీనతతో నేను మొఱ్ఱబెట్టుచుండ నా మొఱలాలకించియు నాలకించనివాని విధంబుననుంట నీకుదగునా! నాపాట్లు ప్రత్యక్షముగ జూచుచుండియు జూడని వాని పోల్కి మిన్నకుండుట న్యాయమే.



౨౮ మరచితి నీభక్తుల గని
పగచితి నెందెందు నేరుబరచితి నేనుల్
గరచితి, దుర్బోధలు నే
వెరచితి నన్బ్రోవుమనుచు వేడెద రామా॥

రామ ప్రభో! నీభక్తుల నగౌరవముగ భావించక నుపేక్ష చేసితి. అనేక దుర్బోధలకు జెవియొగ్గి, నకరాని వారితో స్నేహము చేసితి. కాని యిప్పుడు యపరాధంబులు నెల్ల గ్రహించితి నీ ప్రేమాంశ జేరుట నన్నేటుల బ్రోచెదవో సుమీ.

౨౯ మాతల్లి జనకపుత్రిక
మాతండ్రి రఘూద్భవుండు మాబంధులు సా
కేతపురాధిపు భక్తులు
భూతలమున గలరటంచు పొంగెద రామా॥

రామా! సీతయే నా తల్లియనియు, నీవే నా తండ్రివనియు, నీభక్తులే నా బంధుజనులనియు, ఈలోకమందు నాకు సర్వస్వము నీవేననియు దలంచి ఆహా నా బందుగు లెంతటి పరమాత్ములని యుప్పొంగెద.

30 లేదా నీదయ నాపై
రాదా నాతోటి భక్తవరదా యిటు రా
రాదా నే డిటు మొర విన
రాదా నామీద యాదిరాదా రామా.

రామా! నేనెంత వేడినను నాపై కించిత్తైనను నీకనుగ్రహము గలుగదు గదా? ఓ భక్తవరదా! దీనుండనైన నాతోడ నేనాసికింత పంతము? హేమాధవా! ఏలయిటు రావు? ఓకరుణాలవాలా! నా మొరాలకించ రాదేల.

3౧ రామా యాపద్బాంధవ
నీ మాయలు దెలియలేని నీచుడనైతే
నేమాయె, విడువనిటు మే
రా, మాయెడ కరుణజూడరావే రామా.

ఆపత్తులయందు బంధువవైన శ్రీరామప్రభో! నీచిత్రి
గుల నెఱుంగని యజ్ఞానినైయుండుగాక. అంతమాత్రంబుననే నన్ను
విడచిపెట్టుట నీకు ధర్మమా? అనుగ్రహింపరాదా.

3౨ నిన్నేకాని మరెవ్వ
నెన్నగా నేనుగాని నియ్యెడ నన్నున్
మన్ననచే రక్షింపు ప్ర
పన్నుడనై మ్రొక్కుచున్నవాడను రామా.

రామా! నేను నాయిష్టదైవమగు నిన్నుదప్ప నితర దేవతలనే
రుగను. అట్టి [illegible] నమస్కరించి శరణాగతుడనైన నాతప్పి
దములు [illegible] నాకు దయతో నొసగుమా. రక్షింపుమా.

33 సారంబులేని యీ సం
సారంబున జిక్కి వెడలు జాడ గనక నే
సారెకు నిను వేడెద న
న్నేరీతిగనైన నిర్వహింపవె రామా.

మాయతో గూడుకొన్న యీ సంసారసాగర పంకంబులందు జిక్కుకొనియుండి
వెడలుదారిగానక యనేక ప్రయత్నంబులు [illegible] సారి నిను శరణుజేరితి.
ఇకనన్నెట్టి రక్షించెదవో నీదయే భారముసుమీ. రామా!

3౪ పన్నిదమేటికి నే నా
పన్నుడనై నెన్నుచున్నవాడను నన్నున్

పన్నగరక్షింపవె యో
పన్నగపతిశయన భక్తపాలన రామా.

ఓదేవా ! నాతో నీవు పంతమేలా ? పిచ్చుకపై బ్రహ్మాస్త్రమేలా? పెందులవు? నేను విపదంబుధియందు మునింగియున్నవాడను. ఓ సాధుజనసంరక్షణా! నాహృదయవేదనను మాన్పి నాచంచల చిత్తమును బోనాడి నన్ననుగ్రహింపుమా, రక్షింపుమా, దయజూడుమా.

3౫ దండము రఘువరయని నీ
యండకు జనుదెంచినట్టి యార్తుని నన్నున్
నిండిన నెనరున బ్రోవు మ
జాండావననామ రఘుకులాధిప రామా.

రఘువంశశ్రేష్ఠా! పురుషపుంగవా! నీకువందనము నీకు దాసోహమ్మని నీదరిజేరి నాను ప్రభూ ! ఆర్తత్రాణ పరాయణుండవగు రామా! నాయార్తిని బోగొట్టినాయందు పరిపూర్ణకటాక్ష వీక్షణంబుల బరపినన్నుద్ధరింపుము కరుణింపుమా.

3౬ తడబడ జన్మము లెత్తుచు
బడిబడి చచ్చుచును మోక్షపదమెరుగక నీ
యడుగులపైబడి బడలితి
నడలితి కడతేర్చి బ్రోవుమయ్యా రామా.

అయ్యారామా ! నేననేక జన్మములెత్తి యెత్తి పుట్టి పుట్టి చచ్చి చచ్చి జన్మపరంపరలనుండి విమోచనముగాంచ నేరక తుట్టతుదకు నీపాదముల పైబడితిని. అందు విశ్రాంతిగాంచితిని. మిగుల బడలిక జెందియున్న నన్ను నేదదీర్చి నాకాశ్రయమిమ్మి. నన్ను వేగ బ్రోవుమా.

3౭ ఏమీ యెరుగనివాడను
నామీదను చలముసేయ న్యాయంబగునా

సామీ నిను నెరనమ్మితి
గా మీఁదటిదిక్కు నీవుగావవె రామా

జ్ఞానలేశము లేని, మందబుద్ధిని, జడుడను. అట్టినాదెస నీవు తామసింప న్యాయంబే! సుగుణరాశీ! దీనజనోద్ధారకా! నిను నిశ్చయముగ నమ్మినాడను నీవేనాకు శరణ్యము కనుక నన్ననుగ్రహింపుము.

౩౮ సిరిగలుగు దొరనుగొలచుట
నరులకు సహజమగునట్టి నరులను బ్రోవన్
బిరుదుగలదొరకు నుచితము
తెరగగునని నిన్నుగొలచి తిరిగితి రామా॥

బీదజనులు లక్ష్మీ సంపన్నులైన ధనికుల నాశ్రయించెదరు. అట్టిలక్ష్మిని స్వాధీనమందుంచుకొనిన దొరవు నీవు. కనుక నిన్నాశ్రయించిన నిరపాయ విధంబున నన్నష్టైశ్వర్య సంపన్నునిగ జేయగలుగుదువు. ఇదియె యుచితమైన మార్గమని నిన్ను వేడితి. నన్నాశ్రయించితి

౩౯ బాముల కోరువ లేనని
వేమారును మీకు విన్నవించితి నకటా!
నామీఁద చలము సేయక
ప్రేమను రక్షింపవైర భీమా రామా.

ఇంద్రియ చెడువృత్తుల నడంపజాలక, మోహ వికారమును జయించ నేరక, స్త్రీలోలత్వమున శారీరక, మానసిక యాధ్యాత్మిక శక్తులనెల్ల గోల్పోయి తిరిగితి. బుద్ధిహీనుడనైతి. అయ్యో! ఇకనైనను నాయందు జాలిగొనుము. ఆలసించక నికనైనను నన్ననుగ్రహించుము. కైదండయిడుము.

౪౦ రాతిని నాతివి జేయుట
కోతిని ధాతనుగ జేయ గోరుటయును దు

జ్ఞాతుల పూతులజేసిన
ఖ్యాతులు భూతలమునందు గంటినిరామా.

రామా! నిమహత్త్వము లెన్నో యున్నవి. నీపాదరజము సోకినంతనే చట్రాయియై పడియున్న యహల్య శాపవిమోచనము గాంచెను. రాజ్యపదభ్రష్టుండైన సుగ్రీవునకు రాజ్యపదము నొసంగితివి. కోతులు, శబరులు, మొదలగు యడవియనాగరికప్రాణులను మిత్రులనుగ జేసితివి. ఆహా! నీయట్టి ప్రదికళ్లో దానాల వ్యాఖ్యానాయున్నవి!

౮౧ ఓసారసహితవంశజ
నాసామివి నీవటంచు నాసాసలచే
నేసారక నినువేడితి
గాసిలిసేయ కికన్ను గావవెరామా.

ఓ సూర్యవంశోద్భవా! రామా! నా ప్రభువని నీవే నని పెక్కాశలు పెట్టుకొని కొంగుబంగారమని నిన్ను సేవ జేయుచుంటి ప్రార్థించుచుంటిని. నన్నిక వేలంబెట్టక గావుము. ఇకనుగ్రహింపుము.

౮౨ దేహమనిత్యము గావున
నైహికములు జూడకనిను ననవరతము ను
త్సాహంబున గొలచిననరు
డూహింపగ ముక్తపదము నొందెడురామా॥

ఈ శరీర మిప్పుడో యెప్పుడో తప్పక నశించునదియే. పుత్రమిత్రకళత్రాది బంధువర్గమును ధన ధాన్య కనకవస్తువాహనములును యీలోకసంబంధమగు ప్రతిపదార్థమును నశించునదియే. ఏమనుజుడు శాశ్వతమైన యిహము నపేక్షించక నశించని శాశ్వత పదార్థమైన నిన్ను యెల్లప్పుడును మనస్సునందిడి ధ్యానించునో యాతడు నిత్యబ్రహ్మానందపదవిగాంచి దుఃఖమెఱుంగక నిహమందును పరమందునుగూడ సుఖియగును.

౪౩ బాలాసుత శాలంకన
హేళామతులందు చాలనీప్సితమతినై
కాలము వ్యర్థము జేసితి
యేలాగ నేమి సేతునికనో రామా॥

అయ్యో! రామా! నేనెంతో దుష్టుడనై తిరిగితిని. ఈయిండ్లు వాకిండ్లనే నమ్మకొని యీ బంధువర్గము నెరవేరు యింక వీరె నా సర్వస్వమనియెంచి నా కాలమంతయును వీరి మూపకారములకే వ్యర్థపుచ్చితిని. వీరియందుంచిన మమకారములో నొకసహస్రాంశమైనను నీయందుంచిన నాకీగతి పట్టకపోవునే. అయ్యో! ఇక నేనెట్లు నే నేమి చేయువాడను?

౪౪ వేరాదా నను బ్రోవను
రారాదా నెఱపదీచ్ఛ లాలించవదే
మీరా నాకభయము
కారాదన బోక నన్ను గావవె రామా.

ఓ స్వామీ! నన్నేల శీఘ్రముగ బ్రోవవు? నాభయము దీర్చి నాక భయమిచ్చి నన్ను రక్షించరాదా? "శీఘ్రం బ్రోవు వెంగులకన్న" ప్రోత్సహించుచు నన్నుద్ధరించుము. వేగిరమ్ము.

౪౫ శ్రీరామ రామయనుచును
కూరిమితో మిమ్ము దలచి కొలుచు మనుజుల్
దారుణ సంసారంబుధి
గారవమున దాటి ముక్తి గనుదురు రామా॥

అనవరతము శ్రద్ధతో మీ నామస్మరణ చేయు మానవులు జపించుచు మీ యందే భక్తి గలిగి యుండువారో ఆ మానవులు యీ పాప భూయిష్టమైనదియును దుర్గంధయుక్తమైనదియును నగు సంసారమును దాటి మీ దివ్య సాన్నిధ్యమును జేరగలుగుదురు.

౪౬ పతితులఁ బావనులనుగా
నతిహితముగ సేవసేతునని పలికిన యా
ప్రతినవిని వేడెదను యే
గతిజేర్చెదొ జేర్చినన్నుఁగావవె రామా

పాపాత్ముల పాపంబుల నిర్మూలించి పావనులనుగాఁజేయఁ గంకణము గట్టినవాఁడవని నిన్ను వేడుకొనుచుంటిని. నన్నెట్టులు నీచెంత జేర్చికాపాడెదో నీదే భారము.

౪౭ అనుజులు నాలుగు బిడ్డలు
ననువగు కాలమునఁగాని యంత్యమునందున్
తన వెంట రారుగావున
మనుజుడు మిమ్మెప్పుడు గొలచి మనవలె రామా

మానవునికి నంత్యకాలము (మరణము) నకంటె భయంకరమైనది మఱొకటి లేదు. అట్టి కడుభీతావహమగు మరణకాలమందు నాయన్నదమ్ములును భార్యబిడ్డలును నాకొంతమాత్రము దోడ్పడనేరరు. వీరెల్లరు నాకు సిరియున్నంత కాలమే నన్నాశ్రయించుకొని తిరిగెదరు. సిరి దొలగినవెంటనే వీరును దొలగుదురు. ఎవ్వండీతత్త్వము బాగుగ నెఱింగి యైహికములయందు మమకారము వీడి సదా నిన్ను ధ్యానించుచు నీయందు మమకారము పెట్టుకొనునో యట్టివాఁడిహసౌఖ్యముల నెల్లగాంచి బంధవిముక్తుండై మరణభయము వీడి నిన్ను బొందును.

౪౮ ఇతర మెఱుంగక నీవే
గతియని బతిమాలి మ్రొక్కగా నన్నిపుడీ
వెతల నలయింప నేటికి
కృతకృత్యుని జేయుమయ్య కృపచే రామా

అయ్యా! రామా! చిన్ననాటనుండియు నీనామము మరువక జేయు చుంటినే. నీవేగతియని విశ్వసించితినే. అట్టినను యిప్పుడీకష్టముల పాల్జేయు టెందులకు? ఏలనాచపలచిత్తమును మాన్పి నాకు పరమసుఖమును గలుగ జేయవు?

౪౯ నీకంటె నధికులెవ్వరు
లోకంబున లేరు కంజలోచననిను నే
నాకాంక్షతోడ గొలువగ
చేకొని రక్షింపనీకు జెల్లదె రామా

ఓ దేవా! నీవు యింద్రాది సమస్తదేవతలకు నాధారుండవు. నిఖిల లోక కర్తవీవు. నీవద్వితీయుండవు. అవాఙ్మానసగోచరుండవు. సర్వాంత ర్యామివి, అని నిన్ను నమ్మి భజించుచున్నాడను స్వామీ! నేను నీదయ కింకనైనను పాత్రునిగాలేదే? ఏలకటాక్షింపవు?

౫౦ నాదారి యున్నవాడను
నాదారిటు జూడులోకనాథా మరి మా
కేదారి జూపనీవే
కాదా రిపుహరణనన్ను గావవె రామా

రామా! నాకు నిరపాయకరంబగు మార్గమేదో తోచక తహతహపడు చున్నవాడను. నాకుభద్రమైన మార్గంబులజేసి క్షేమపథంబున నడిపించు రక్షకుండవీవేగదా. కడుచపలమైన నాయింద్రియవర్గంబును నాస్వాధీనపర్చి వాని వృత్తుల యుత్తమంబులుగా నొనర్చి నన్నునీవాడవుగ జేకొమ్ము. నాభక్తి మార్గమున కాటంకముల గలుగజేయుచున్న నాపరిసరముల జక్క బెట్టి నాకు నిత్యసుఖంబొడగూర్పుము.

౫౧ మనమున వాక్కున మేనున
మునుకొనగాజేయు సుకృతములు భక్తిని నీ

కనవరతంబర్పించిన
జనములు కైవల్యమునకు జనుదురు రామా

మనోవాక్కాయములతో జేయు సమస్తకర్మను భక్తితో నికే యెప్పుడు సమర్పించునో యెవ్వడు నిష్ప్రేర్వ్యర్థముగా సకలకర్మల నాచరించునో యట్టి మానవుం [illegible] కైవల్యమైన పుణ్య పదవి [illegible]

గీ. ౨ మితిలేని భవము లెదిగెను
వెతలకు పాల్పడితి ననుచు వెఱవున నీవే
గతిగాన నీకు [illegible] క్కడ
పతితుడ నను [illegible] పతితపావన రామా.

[illegible] లేదు. [illegible] భవ [illegible] సనడించి [illegible] విష [illegible] నీవు [illegible] నీవు [illegible]

గీ. ౩ మేంగా [illegible] చెకనిం
కేంగా న [illegible] లు [illegible] ధర
చాలాన [illegible] విమవగ
చాంగా చాలించు నీదు [illegible] లము రామా

రామా! [illegible] ముమ్మాట [illegible] సకల సేవింప [illegible] వా? [illegible] వా? [illegible] దిన సేవవ్ప [illegible] పిడాదాను

గీ. ౪ విశ్వములో నీవుందువు
విశ్వము నీలో నచాల వెలయుచునుండుక్

విశ్వము సేయను జెఱుపను
విశ్వాత్మా నీవగావె విభుడవు రామా!

నిఖిలలోకములును నీలో నున్నవి, నీవు [illegible] లున్నాడవు. సమస్త భువనములను [illegible] నీవే [illegible] నీవగాను యున్నాడవు.

౫౫ కరకంఠుడు నీనామము
కరిముఖు [illegible]
సరసిజగర్భుడు నీకు
సరసిజములు గొని పూజించె సౌఖ్యము రామా

నీవు [illegible]

[illegible]

౫౬ కొందరు నగి [illegible]
కొందరు నిన్ను [illegible]
నెందెందు వెదకి చూచిన
నందందే [illegible] రామా

[illegible]

నామమున నార్తులై శ్రద్ధాభక్తులతో బిలిచెదరో యా రూపున నా నామమున వానికి బొడగట్టు దివ్యమంగళ విగ్రహంబును జూపి వాని యదరుబాపెదవు. వాని యిష్టార్థంబు లీడేర్చెదవు.

౫౭. కరిమకరం సేయు బాధను
పరితాపము నొంది వేడ పద్మాలయతో
నరుదెంచి వెతలు మాన్పిన
కరుణన్ గరుణించి నన్ను గావవె రామా.

మొసలిచే ననేక విధంబుల బీడింపబడిన యేనుగు నిన్ను గుఱించి దీనతతో మొఱలిడ దాని మొఱల నాలించి లక్ష్మీసమేతుండవై వేంచేసి మొసలిని నీ చక్రముచే ఖండించి గజమును బ్రోచిన విష్ణుమూర్తివి గదా నీవు.

౫౮. ఇల ప్రాగ్జ్యోతిషపురమున
కలుషాత్ము డజామిళుండు కడసుతు పేరన్
చెలువుగ నారాయణ యని
పిలచిన కైవల్యమొసగవే మును రామా.

ప్రాగ్జ్యోతిషమును పట్టణవాసియైన అజామిళుడు ఆజన్మపర్యంతము ఎప్పుడు గాంతిపనామము దలపెట్టక పోయినను అంత్యకాలంబున తన కనిష్ఠపుత్రుడయిన నారాయణాఖ్యుని నారాయణయని పేరుపెట్టి పిలచినంతనే యాతనికి కైవల్యమొసగితివిగదా? పరమభక్తుల నెన్నెట్లు బొందగలుగుదురో బద్ధవైరములననుగూడ నిన్ను బొందగలుగుదురు. భక్తుడు నిన్ను ప్రేమతో స్మరించుచుండును. వైరియైనవాడు నిన్ను ద్వేషముతో స్మరించును. భక్తునకు నీ ప్రసన్నమూర్తిని ప్రసాదించి వాని యభీష్టములనొసగెదవు. వైరునికి నీవు భయంకరమూర్తివై వానికి పొడగాంచి వానిని సంహరించి జన్మరహితునిగా జేసి నీయందైక్యము జేసికొందువు. అజామిళుండు నిన్నెం చిన దాదిగ నీయందె కడుదీర్ఘంబుగ విరోధించి మిక్కిలి పగగొనెను. అశ్వ

ధిక క్రోధమున మనస్సు నీయందే యుండవలసివచ్చెను. కాని అంత కాలమున కా క్రోధమునకంతరాయము కలిగెను. ఆ క్రోధమే [illegible] మున మైత్రిగా మారెను. ఎంత విరోధమున కంత మైత్రి యుండ [illegible] నంత విరోధము స్వభావికమేగదా! కనుక నవ్విధమున నజామీళుండు కైవల్యము బొందగలిగెను. కాన మిక్కుటమగు విరోధము వలనను [illegible] కైవమును సాధింపవచ్చును.

గీ॥ మనమున నీనామోక్తులు
వినదోసమటంచు దలచి వీనులయందుక్
ఘనముగ గంటలు గట్టిన
దనుజుని బ్రోచితివి భువనధామా రామా॥

విరోధము వలన నిన్ను సాధించిన వారలలో ఘంటాసురుండొ కడు. అతడొక క్రూర రాక్షసుడు. నీ నామము గూడ వినగూడదనినంత బద్ధవిరోధియై యుండెను. ఎచ్చట నీపేరు వినబడునో యని చెవులకు గంటలుగట్టుకొని దీర్ఘపగబూని సంచరించెను. అట్టి విరోధునకుగూడ నీవు మోక్షమొసంగితి వెంతటి కరుణాకరుండవోగదా.

కం॥ నీనామమహిమ చేతను
పూని కిరాతకుడు మౌనిపుంగవుడయ్యెక్
మానుగ చిలుకను బెంచియు
మానినిగనె దివ్యమోక్షమార్గము రామా॥

ఆదికావ్యంబగు రామాయణ గ్రంథకర్తయగు వాల్మీకిమహర్షి మొ దటదారి దోపిడిగాడైనకిరాతకుండై యుండెను. బాటసారుల జంపి వారివద్ద దోచుకొనిన ద్రవ్యముతో భార్యాబిడ్డల బోషించుచుండెను. అట్టి కఠిన పాతకునికి వానిపూర్వపుణ్యవశంబున నారద మహాముని దటస్థించెను.

కిరాతుని మనస్సుమారిపోయెను. మహానీయుల సంపర్కన భాగ్యంబు వలననే కొంతపాతకము నశించునుగదా. కావుననే సత్సాంగత్యమహాత్మ్యకము. పెద్దల సేవ ప్రాముఖ్యము. పరమభక్తాగ్రేసరుండగు నారదుండు కిరాతునియందు మిగుల జాలిగొని "రామ" యను మాయుత్కృష్ట నామముపదేశించిచనిరి. కిరాతుడు ఆనామము మరువక యొకచోట నా సీనుండై యనేక సంవత్సరంబులు జపించెను. శరీరముమీదపుట్టలు పెరిగి పోయెను.కొంత కాలంబున కావల్మీకములోనుండి బయలుపడి రామాయణ కథనంతయు నిరువదినాల్గువేల శ్లోక పరిమితిగ రచించెను. వల్మీకమునుండి వెలువడెగాన నాతనికి వాల్మీకి యని నామము వ్యవహరించబడెను. అహా! తమ నామమెంత ప్రభావ సంపన్నమో గదా. కిరాతుడు మహ ఋషియగుట త్రిలోక పూజ్యంబగునట్టి పవిత్రగ్రంథమైన రామాయణకావ్యమును రచించుట!

౬౧ పినతల్లి నుడువు నుడువుల
వినజాలక మదిని మిమ్ము వేడిన ధ్రువునిన్
ఘనముగ నేలితివట నీ
నెనరెంతని గణుతిసేయ నేరను రామా॥

పినతల్లి చేతనవమానింపబడిన ధృవుడు తండ్రి కంటె యున్నతపదవి నధిష్టింప గోరి నిన్ను గూర్చి ఘోరతపస్సుచేయ వానికి నత్యున్నతమైన శాశ్వతబ్రహ్మానందపదవి నిచ్చితివిగదా. రామా భక్తులయందు నీ కెంత వాత్సల్యమో కదా.

౬౨ ధరపీఠము దివి గొడుగును
సిరిభార్యయు సురలుభటులు శేషుడు పాన్పున్
పరమేష్ఠి కొడుకు కూతురు
సురనది నీభాగ్యమెన్న చోద్యము రామా.

రామా ! ఈ భూమియే నీ సింహాసనము ఆకాశమే నీకు ఛత్రము లక్ష్మియే నీ భార్య. దేవతలు నీ సేవకులు ఆదిశేషుడు నీ పాన్పు. బ్రహ్మయే నీ కుమారుడు గంగయే నీ కుమార్తె. ఇట్టి మహత్తర సాంప్రదాయములు గల నీ భాగ్యమేమనవచ్చును?

౬౩ మృగములు ఖగములు నగములు
యుగములు నిగమములు గగనముర్వియు రేయుం
బగలును జగములు గన నీ
దగురూపులుగాక వేరయగునే రామా॥

ఈ విశ్వములోని సమస్త జంతుజాలములును, వేదములును, యుగములును, కొండలు, నదులు, రేలు, బగళ్ళు, ఆకసము మొదలగు సర్వములును నీయొక్క రూపము లేకదా!

౬౪ శరచరరూపము దాలిచి
శరనిధి సోమకుని ద్రుంచి చని నిగమములన్
శరచాపభవునికొసగిన
శరణాగత భరిత దివ్యచరితా రామా॥

వేదంబుల తస్కరించి సముద్రమందు దాగిన సోమకాసురుని జంపి యా వేదములను బ్రహ్మకొసగి ప్రపంచము నుద్ధరించిన మత్స్యమూర్తి వీవే గదా!

౬౫ సురలసురులబ్ధి దఱచగ
దఱిచెడి మంధరముకరము తరగలగ్రుంగన్
ధరకర్పరమున దాల్చిన
గురుతరకమఠాత్మ నిన్ను గొలిచెద రామా॥

దేవదానవు లమృతముకొఱకు సముద్రమును మందరగిరిని కవ్వముగ జేసి మధించ నాపర్వతమును సముద్రజలంబుల గ్రుంకకుండ కూర్మమూర్తివై యెత్తిపట్టిన దయాళుడ వీవేకదా.

౬౬ భీకరసూకర రూపము
గైకొని యిల చాపజుట్టుగతిజుట్టిన చా
మీకరనయనుని వేగని
పోకార్చిన నీదుకీర్తి పొగడెద రామా॥

రామా! భూమిని జాపజుట్టిన విధమున జుట్టుకొనిపోయి సముద్రంబున దాగిన హిరణ్యాక్షుని వరాహావతారమెత్తి సంహరించి లోకోద్ధరణ మొనర్చితివిగదా.

౬౭ స్తంభమున వెడలియావ
ష్టంభమున నృసింహమవయిసంరంభమునన్
డింభకు నేలిన నీ వి
జృంభణమే దలచిగొలుతు చెలువుగ రామా॥

రామా! తమభక్తాగ్రేసరుండగు ప్రహ్లాదుని బ్రోవ స్తంభమున భయంకరమగు నృసింహమూర్తివై విజృంభించి విరోధియును లోకవిద్రోహియు నగు హిరణ్యకశిపుని జీల్చిచెండాడిన విభీషణాకారమును గొలచెదను.

౬౮ వటురూపంబున జగముల
పటుతరముగనింపి బలిసిపాతాళం బే
లుట కనిచి సురల బ్రోచిన
కుటిలత్రివిక్రముని నిన్ను గొలిచెద రామా॥

దేవతల పనవుల దీర్పుటకై పొట్టివాడగు వటునివై బలిచక్రవర్తిని

మోసగించి మూడడుగులు దానమడిగి పుచ్చుకొని తన విశ్వాకారము దాల్చి భూమ్యాకాశంబుల రెండడుగులను మూడవదానిచే బలిని మెట్టిన ఏడి యాతని పాతాళ లోకమున కనిపిన వామనమూర్తి నీవేగదా.

౬౯ ఇరువదొకమాఱు క్షత్రియ
వరులను ఖండించి రక్తవాహినులందున్
సురమునిపితృతృప్తిసమా
చరణంబొనరించు నీవెశరణము రామా॥

క్షత్రియజాల జాల దుష్టత్వము జెంది లోకకంటకులై యున్నపుడు పరశురామావతారము దాల్చి యిరువదియొకమారు రాజులనందరను వెదకి వెదకి సంహరించి నారక్తంబుల చేత పితృదేవతలను తర్పణ మొనరించిన పరాక్రమమూర్తి నీవేగదా.

౭౦ దశరథరామాకృతిచే
దశవదనుని పీచమణచి తగసురగణదు
ర్దశలను బాపిననీవే
దశరథుడనటంచు మదిని దలచెద రామా॥

దశరథ మహారాజున కుద్భవించి దేవతల దుర్దశల పాలొనరించిన రావణాసురుని సంహరించి లోకంబుల ససహాయముగ నేలిన రామచంద్రమూర్తి నీవేగదా.

౭౧ వసుదేవనందనుడవై
వసురుద్రదిగీశ ఖచగవాసవులెన్నన్
వసుధాభరముడిపినహా
వసమానభుజత్ర బ్రోవుమయ్యా రామా॥

ద్వాపరయుగంబున తిరిగి భూమి దుష్టజన భూయిష్ఠంబైనపుడు రోత ద్వారముడు పుటకు గాను దేవకీనసు దేవులకు కృష్ణుండవై జన్మించి భారతయుద్ధము గల్పించి యందు సర్వంసహా దుర్జనుల నిర్మూలించి సాధుహింసల తొలగించి గాపాడితివి గదా.

౭౨ త్రిపురపురంధర వ్రతములు
కపటపు బౌద్ధతనుమూన్ని కరకంఘడ నా
వ్యప దేశముచే బురముల
విపులతహానియించినట్టి విభుడవు రామా.

త్రిపురాసురులను సంహరించి వారి పురముల ధ్వంసము గావించిన శివావతారమూర్తివి నీవేకదా.

౭౩ కలియుగమున నసదృశబల
కలితాశ్వము నెక్కి సుజనగణములు మెచ్చన్
కలుషాత్మకులను ద్రుంపన్
కలికివిగానున్న నిన్ను గాంచెద రామా.

ఈ కలియుగంబున కలికిమూర్తివై, యశ్వారూఢుండవై, యధర్మము నడంచి ధర్మస్థాపన జేయనుండిన కలికిమూర్తి వీవేకదా.

౭౪ గజ్జలు ఘలుఘల్లనగా
బొజ్జను బ్రహ్మాండపంక్తి బొణుగురుమనగా
ముజ్జగ కౌసల్యాంబిక
పజ్జనునటియించు ముద్దుబాలక రామా.

కాళ్ళనకట్టిన గజ్జెలు ఘలుఘలుమని మ్రోయుచుండ బొజ్జలోని లోకములు గదలుచుండ కౌసల్యముందట విలాసముగ గంతులువైచి కేలనమాచరించు మంగళమూర్తి వీవేకదా.

౨౫ వాటముగ దుష్టశాటక
తాటకిదునుమాడి కుశికతనయుని మఖము
ద్వాటముగాచిన నీ భుజ
పాటవమేమందు మానిపాలక రామా.

కేవల మతి బాల్యావస్థయందే తాటక ఖరదూషణాది రాక్షసవర్గము గునుమాడి విశ్వామిత్రుని యజ్ఞము గాచిన రామా! నీవెంత పరాక్రమ వంతుడవు.

౨౬ ఆవనమున తనపదయుగ
సేవనమున స్పర్శసోకి తృటిమాత్రములో
పావనముగ పాషాణము
పావన మునిపత్నియగుచు బరగగ రామా.

రామచంద్రా! నీపాదము లెంతటి పావనమూర్తులో గదా! నీపాదధూళి సోకి నంతమాత్రమునే దీర్ఘకాలమునుండి వనములో కదలక మెదలక బడి యున్న పాషాణము శాపవిమోచనమై చక్కని స్త్రీయయ్యెగదా? నన్ను పాపవిమోచనునిగ జేయ నీకు సమర్థత చాలదే? రామా.

౨౭ పొంకముగ మిథిలలోపల
శంకింపక జనకునింట శంకరువిలు నీ
వంకువుగ విఱిచి సీతను
గొంకక వరియించినట్టి గుణనిధి రామా.

జనకవేలపుగది ఎట్టియు కదల్పలేక యుండిన శంకరుని విల్లు సులభముగ నొక్కకేల నెత్తియెక్కిడి విఱిచి సీతను బెండ్లాడిన నీశౌర్యము నీ యుజ్వల బాహుబల మేమని వర్ణింతును.

౭౮ బాలక జనకుడుబంపిన
వేళన్ మార్గమున విప్రవీరుడు కేలన్
గీలించిన విలుగొని నిను
బాలున్ జాలన్ దలంపజాలన్ రామా.

రామా? నీవు సీతాలక్ష్మణ భరతశత్రుఘ్న దశరథ సమేతుండవై మిధిలనుంచి యయోధ్యకేగు మార్గంబున నిన్నెదుర్చిన పరశురాముని వాని చేతి కోదండముగొని దానితో వాని వైష్ణవశక్తియును గుంజివైచి యాతని గర్వభంజన మొనర్చితివి గాదె. అట్టి నీ వీర్యబలము గణుతించ నేరితరము రామా.

౭౯ మాతాపితరుల పనుపున
సీతాలక్ష్మణులగూడి శీఘ్రముగా సం
ప్రీతిన్ దండకవనమున
కేతెంచిన నీచరిత్రమెంచెద రామా.

రామా! నీయొక్క యనన్య పితృభక్తికి నీదండకావనవాసమే సాక్షి. పదునాల్గేడులు కాలపరిమి తీసుమంతయు దప్పక భార్యానుజ సహితుండవై దుర్ఘట ఘోరారణ్యవాస మొనర్చుట నీ పితృవాక్యపరిపాలనా ధురీణతను వేనోళ్ళ జాటుచున్నది. తల్లిదండ్రుల ననాదరణజేయు నిక్కాలపు యువకులు నిన్నాదర్శప్రాయముగ గైకొందురుగాత. కూటసాక్ష్యములు జెప్పుచు దురాశాపీడితులై నిరంతరానృత వచనంబులచే దమ వాక్కులనపరిశుభ్ర మొనర్చుకొను నిక్కాలపు తుచ్ఛ యనృతవాదులు నీసత్యవాక్య పరిపాలనా పరాయణత్వమును దృష్టాంతముగ జేకొందురుగాక. ఏకోదరులమనియు దలంచక నిరంతర పరస్పర కలహ పరాయణులై సంచరించు నిక్కాలపు సోదరులను నీనిరుపమాన సోదర

వాత్సల్యము అనన్యాదృశము గదా ? పరిత్యక్తులై పరదారాన్వేషకులయి వనేకారణ్యములు తిరుగుచున్న మనలను కాపాడుటకు నిల బాహ్యులను నియోగించి ... ... కబుర్లు జెప్పుకొనుచు కాలము గడిపిన సమయమున సేమర ... నది నిరంతర కృషితో ... ప్రాముఖ్యము గాంచెను. ఈ న్యాయమంగళ చార్యులు తెల్లరను నిలిపెను గాక

౮౭ పంచవటీ సీమను

నంచితముగ మునివేసము దాల్చి నేడున్

గొంచక నభయ మొసగిన

మించిన ఖగరాజ మోక్షము గాంచిన రామా

పంచవటీ సీమను ... ... పరిశుభ్రము మిగుల ప్రసిద్ధి ... ... నతిశోభాయమాన మానసులైన సమరసన్యాసులు ... ... రాక్షస వర్గము ... రామా! ... రంగా ... ?

౮౮ ఎంగిలి ఫలములు భక్షించి నా

సంగిన సంగీకరించి శబరి రాగిల నీ

త్వంగ పదంబొసగిన నిను

మంగళచార్యగ నిన్ను మనుచును రామా

ఎంగిలి నీచజాతి ... ... పవిత్రుడగుచున్నాడు గదా ... పవిత్రుడగుచున్నాడు కేవలకరాతిజాతి స్త్రీయైన శబరి ... ... సిద్ధించిన యోగిని

ఫలములనే పదివేలుగ స్వీకరించి యారగించితివిగాదె. భక్తులయందు నీకెంత వాత్సల్యమోగదా.

౮౨ కేలిన్ వాలిన్ గూలన్
నేలన్ గూలంగ నేసి నిరుపమలీలన్
గోలన్ బాలున్ రాజ్య
శ్రీలన్ బాలింపనినజు జేసిన రామా.

దుష్టబుద్ధియైన వాలిని నొక్కబాణముచే సంహరించి సుగ్రీవునికి కపిరాజ్యమొసంగి వాలిపుత్రుండగు నంగదుని యౌవరాజ్యపట్టాభిషిక్తుని జేసితివిగదా.

౮౩ చనిసీతను గనిరమ్మని
హనుమంతుని బనుపలంక కరిగియతండా
జనని గనివచ్చి దెలిపిన
విని ప్రోచిన ఘనుని నిన్ను వేడెద రామా.

సీతాన్వేషణార్థమై హనుమంతుని బంప నాతడు చని సీతను లంకయందు గాంచి మరలవచ్చి యాసమాచారంబు తెలుప వినివేగమే వానరసేనాసమేతుండవై సమరోత్సాహంబున లంకకరిగితివిగదా.

౮౪ తరుచరులను గిరిచరులను
పరిచరులుగ నమరగూర్చి పరిపరి గతులన్
తరులను గిరులను శరనిధి
కరమరుదుగ గట్టినట్టి ఘనుడవు రామా.

రామా! నవెంతటివిప్రతాశాలివోగదా. నట్టి యనాగరికులును మూర్ఖులును వనవాసులును పర్వతగుహాగహ్వర నివాసులును అగు మర్కటులచే సేతుబంధనాది గుర్తైట కార్యముల జేయించితివి.

౮౫ ఎడనెడ కనుబొదవిన యా
యుడుతను కడువడిగ నేలు నొడయుడవని నీ
యడుగుల పైబడి విడువక
నడియెడ నను గావుమంటినయ్యా రామా.

వానరసైన్యమంతయు సేతుబంధన మొనర్చుచుండ నే నేలయూర కుండవలయునని రామభక్తిపరాయణయై యొక ఉడుత యిసుకలో బొరలాడి యాయిసుకను సముద్రమున విదల్చుట చూచి దానియొకంతిత భక్తికి మెచ్చి చేరదీసుకొని యెంతయో యనుగ్రహించితివి కదా రామా.

౮౬ మేలుగ వారధిదాటి సు
వేలాచలమందునిలచి వేడుకతో దక్
కోలఙ్గూలగ కపులను
నాలంక కలంకసేయ ననిపిన రామా॥

సముద్రమును లంఘించి సువేలాచలమునువిడిసి, యటనుండి వానర సేనలనంపి లంక నలంక గావించితివి కదా.

౮౭ రజనీచర బలములపై
గజమైందద్వివిదకుముదగవయ గవాక్షా
ర్క్షజతార హనుమదంగద
కుజచరులను బంపిమన్ననగొనవె రామా॥

రాక్షస సైన్యముమీదికి గజగవయగవాక్షాది వానరవీరులనంపి రాక్షస సేనను దునుమాడి జయముగొంటివికదా.

౮౮ మత్తిల్లి మొగులపిండుల
నెత్తమ్ముల నత్తికవుల నేర్పారంగా
నత్తరి లక్ష్మణుచే హరి
జిత్తుని దెగటార్చిన నినుభజించెద రామా॥

వానర సైన్యమును రాక్షససైన్యముమీదికివిజృంభింపజేసి,మాయావి యగు నింద్రజిత్తును జంపించిన వాడవునీవేకదా రామా.



కుసుమమునందును, సమృతతుల్యములైన గంభీరభావములచే గర్భితములైన గీతములు గలవు. భక్తులకును జ్ఞానులకును నెంతయు నాదరణీయము. ఇందుల ముఖ్యవిషయములు : (1) జీవితతత్వము (2) భగవన్మహిమ (3) జీవునిశోకవాసన, సాధన, ప్రార్థన, (4) ఆత్మసమర్పణము (5) ప్రేమభావము.

శ్రీరామతీర్థస్వామి యమెరికా యుపన్యాసంబుల
కాంధ్రీకరణములు.

(3) ప్రథమ భాగము. వెల రు. 1.
ఇందు శ్రీస్వామివారి చక్కని ఫోటో గలదు.

ఆంధ్రీకరణము మిగుల సులభగ్రాహ్యము. ఉత్తమమైన యద్వైత జ్ఞానమును ప్రతిపాదించును. ప్రతివారును తప్పక జదువదగినది.

(4) గురుప్రబోధము. వెల అణాలు 8.

ఇయ్యది గురుశిష్యసంవాదరూపకమున పదునేడు తత్వ విషయములుగ నున్నది. ఇది జదివిన వారలకు నాధ్యా జీవితమం దెట్టి రహస్యములు గలవో బోధపడి, భక్తిజ్ఞాన వైరాగ్యముల యందు ప్రబోధితులు కాగలరు.

ప్రచురించ బోవు గ్రంథములు.

1 రామ తీర్థుని యమెరికా యుపన్యాసములు ద్వితీయభాగము.
2 చైతన్య దేవుల జీవితము.
3 యోగచికిత్స (యోగశక్తుల వలన రోగముల నిర్మూలించు టెట్లో దెలియజేయు గ్రంథము).

13507